# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

మంగళవారం, నవంబర్ 26, 2024 | సంపుటి - 20 | సంచిక 58 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.





## రేపటికి వాయిదా పడ్డ శీతాకాల సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు బుధవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఉభయ సభలు.. తొలుత ఇటీవలేకాలంలో మృతి చెందిన సభ్యులకు సంతాపం తెలిపాయి. 2లో

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

## ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం

### ఢిల్లీకి ఎన్నిమార్లయినా వెళుతూనే ఉంటాం

### కెటిఆర్ జైలుకెళ్లడానికి తహతహలాడుతున్నారని ఎద్దేవా

### విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన

హైదరాబాద్ : ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యం లో వందకోట్ల విరాళం తిరస్కరి స్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్య మంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సి టీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించి oదని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరపున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతి పక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతు న్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. 2లో



అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు.



# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

### మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు

### రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు

### బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?

### మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబా బాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు.

హైదరాబాద్ : వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీ సులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తా మంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించా రని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో 2లో

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

### రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు

### సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

### ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి

హైదరాబాద్ : తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తు వులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగా ణలో పెట్టుబడులకు ముందుకొచ్చునట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపె నీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడి భాగాలు అందించే 'అంబర్-రెసోజెట్ భాగస్వామ్య 2లో



# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

### కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం

### మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి

### రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు

### సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినత్సవం


### పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు. ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యక రమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో



# రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

### ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలింపు పిటిషన్ కొట్టివేత



న్యూఢిల్లీ : రాజ్యాంగ ప్రవేశిక అంశంపై సోమవారం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ప్రవేశికలో లౌకిక, సామ్యవాద పదాలు తొలగించాలని దాఖలైన పిటిషన్లను తాజాగా కొట్టివేసింది. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. 2లో


# 12,400కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

### అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!

### ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?

### అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్



సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కితీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు.

హైదరాబాద్ : రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి 2లో

# ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

### 3.8 లక్షల మందికి పైగా దరఖాస్తు

### జనవరి 22 నుంచి జేఈఈ మొదటి సెషన్ పరీక్షలు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి. నవంబర్ 22 నాటికి దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. కానీ, గత ఏడాది తో పోల్చితే ఈసారి స్వల్పంగా దరఖాస్తులు తగ్గినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు ఎన్టీఏ ఇంకా వెల్లడించలేదు. అయితే, జేఈఈ జనవరి సెషన్ పరీక్షలు 2025 జనవరి 22 నుంచి 31 వరకు జరగనున్నాయి. రెండవ సెషన్ ఏప్రిల్ 1 నుంచి 8 వరకు ఉంటుంది. అడ్మిట్ కార్డులు 2025 జనవరి 19 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఏడాది జేఈఈ పరీక్షలో కొన్ని మార్పులు చేసారు. 2020 కోవిడ్ సమయంలో జేఈఈ సెక్షన్ లో ఉన్న 2లో

# కేసీఆర్ పాలనలోనే బీసీలకు న్యాయం

### కులగణనకు చట్టబద్ధత ఉందా..? : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : కులగణనకు చట్టబద్ధత ఉందోలేదో రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. బీసీ సంఘాలు, యునైటెడ్ ఫులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి డెడికేటెడ్ కులగణన కమిషన్‌కు 35 పేజీలతో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర నివేదికను కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావుకు అందజేశారు. 2లో

# సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గరపడ్డాయ్

ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్త్వం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానుకోట కీలకం ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసం..... ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ ప్రవేశికపై సుప్రీం కీలక తీర్పు

రాజ్యాంగ పీఠికలో సామ్యవాద, లౌకిక అనే పదాలను జోడిస్తూ 1976లో చేసిన 42వ సవరణను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్లు దాఖలయ్యాయి. ఆ పదాలను తొలగించాలని కోరుతూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి తదితరులు ఈ పిటిషన్లు వేశారు. ఆ సవరణపై పార్లమెంట్‌లో చర్చే జరగలేదని వారు వాదించారు. ఎమ్జర్గ÷న్సీ (1975–77) సమయంలో చేసిన ఈ సవరణల చట్టబద్ధతను వారు ప్రశ్నించారు. ఈ పిటిషన్లపై పలు వాదనలు విన్న సుప్రీంకోర్టు నవంబర్ 22న తీర్పు రిజర్వ్ చేసి, తాజాగా ఆ పిటిషన్లను కొట్టివేసింది. ఈ పదాలకు వివిధ వివరణలున్నాయని.. వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని గత విచారణల్లో సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 'సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని. సమానత్వం అనే అంశాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. మీరు దీనిని మరో రకంగా చూడకూడదు. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుంది. ఇక సెక్యులర్ అనే పదం కూడా అంతే' అని పేర్కొంది.

## ఈవీఎంలలో అవకతవకలు జరిగాయి

# మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

## శివసేన ఎంపీ సంజయ్ రౌత్

న్యూఢిల్లీ : మహారాష్ట్ర ఎన్నికల వేళ ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. బ్యాలెట్ పేపర్లను వాడి మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని సంజయ్ రౌత్ సోమవారం డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి 288 స్థానాలకు గాను 230 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ 46 స్థానాలను గెలుచుకుంది. శివసేన (యూబీటీ) 95 సీట్లలో పోటీ చేయగా కేవలం 20 మాత్రమే గెలుచుకుంది. దీనిపై ముంబైలో సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడారు. ఈవీఎంలకు సంబంధించి తమకు దాదాపు 450 ఫిర్యాదులు అందాయని తెలిపారు. పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఈ అంశాలపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ ఎన్నికలు న్యాయబద్ధంగా జరిగాయని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. అందుకే ఫలితాలను పక్కనబెట్టి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. కొందరు మహాయుతి అభ్యర్థులు భారీ తేడాతో విజయం సాధించడంపై సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. వారు చేసిన విప్లవాత్మక పనులు ఏమున్నాయని, అంత భారీ మెజార్టీతో వారు ఎలా గెలుస్తారని సంజయ్ రౌత్ అన్నారు. ఇటీవల పార్టీలు మారిన నేతలు కూడా ఎమ్మెల్యేలుగా గెలిచారని చెప్పారు. ఇది అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుడు తొలిసారిగా ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారని, దీనిని విస్మరించలేమని అన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

## ఏడాదిన్నర కూతురితో చెరువులో దూకిన తండ్రి

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్థాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్కల్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరువులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్కిల్ వర్సిటీ విరాళం వందకోట్లు వెనక్కి

కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా ఉందన్నారు. తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు. అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు. అదానీ విషయంలో కొన్ని రోజులుగా దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం నిధులు స్వీకరించిందని కొందరు విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు అనుమతిస్తాం. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నాం. దేశంలో ఏ సంస్థలకైనా చట్టబద్ధంగా వ్యాపారం చేసుకొనే హక్కు ఉంటుంది. అంబానీ, అదానీ, టాటా.. ఎవరికైనా తెలంగాణలో వ్యాపారం చేసుకొనే హక్కు ఉంది. గొప్ప సంకల్పంతో లక్షలాది మంది నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించే లక్ష్యంతో స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించాం. గొప్ప సదుద్దేశంతో ప్రారంభించిన ఈ వర్సిటీ వివాదాలకు లోను కావడం మంత్రివర్గ సహచరులకు, నాకు, ప్రభుత్వానికి ఇష్టంలేదు. అదానీ గ్రూప్ స్కిల్స్ వర్సిటీకి ఇచ్చిన విరాళాన్ని సీఎం, మంత్రులకు ఇచ్చినట్లు కొందరు ప్రచారం చేస్తున్నారు. సీఎస్ఆర్ కింద స్కిల్స్ వర్సిటీకి అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్లు బదిలీ చేయొద్దని కోరుతూ ఆ గ్రూప్‌నకు లేఖ పంపాం. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగొద్దు. తెలంగాణ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎవరి నుంచీ డబ్బులు రాలేదు' అని సీఎం అన్నారు.

# ప్రజల సమస్యలు ఎజెండా చర్చించాలి

విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు. మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు. వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19–9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

# రేపటికి వాయిదా పడ్డ శీతాకాల సమావేశాలు

ఆ తర్వాత లోక్‌సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత అదానీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబడ్డాయి. దీంతో సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓంబిర్లా సభను బుధవారానికి వాయిదా వేశారు. అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఎగువ సభను చైర్మన్ ధన్‌కర్ బుధవారానికి వాయిదా వేశారు. ఉభయ సభలు బుధవారం ఉదయం 11 గంటలకు తిరిగి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు జరిగే ఈ సమావేశాల్లో వక్ఫ్ (సవరణ) సహా 16 బిల్లులను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. మణిపూర్ హింస, గౌతమ్ అదానీ అవినీతి చర్యలపై యూఎస్ అరెస్ట్ వారెంట్, ఢిల్లీలో వాయు కాలుష్యం తదితర అంశాలపై ఈ సమావేశాల్లో మోదీ సర్కారును నిలదీసేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.

# కామారెడ్డి డెయిరీ కాలేజీకి తోడ్పాటు

## ప్రభుత్వ డైరీ టెక్నాలజీ కళాశాలకు బాసట

## రూ. 4 కోట్ల విరాళం ఇచ్చిన దొడ్ల డైరీ

హైదరాబాద్ : పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ యాజమాన్యం రూ. 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ ప్రతినిధి బీ.వీ.కే. రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి అయిన రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యాసాచి ఘోష్‌కు సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో అందించారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర , బాలికల వసతి గృహాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు, రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ ఎ÷–లాంట్ ఏర్పాటు , ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని అఇక్ష శ్రీ బీ. వీ, కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు . ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, మాట్లాడుతూ కళశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ను, చైర్మన్ శ్రీ సునీల్ రెడ్డి,సంస్థ బి .వీ. కే రెడ్డి లను అభినందించారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో కోర్సును ప్రారంభించే అవకాశం ఉంటుందని విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ తెలిపారు.

# సంభాల్ కాల్పుల పై అత్యంత దురదృష్టకరం

## రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై స్పందించిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంభాల్ కాల్పుల ఘటనపై సోమవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. సంభాల్ కాల్పుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత తొందరపాటు వైఖరి అత్యంత దురదృష్టకరమని అన్నారు. హింస మరియు కాల్పుల్లో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి నా ప్రగాఢ సానుభూతి అని రాహుల్ అన్నారు. "అన్ని పార్టీల మాట వినకుండా పరిపాలన యొక్క అసంబద్ధమైన చర్య పరిస్థితిని మరింత దిగజార్చింది. ఈ ఘటనచాలా మంది మరణానికి దారితీసింది. దీనికి బిజెపి ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత వహిస్తుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. తక్షణమే జోక్యం చేసుకుని న్యాయం జరిగేలా సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కాంగ్రెస్ నేత కోరారు. హిందూ–ముస్లిం వర్గాల మధ్య చీలికలు, వివక్ష సృష్టించేందుకు బీజేపీ అధికారాన్ని వినియోగించుకోవడం రాష్ట్రానికి గానీ, దేశానికి గానీ ప్రయోజనం కలిగించదని, వీలైనంత త్వరగా ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేయాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తున్నాను. "శాంతి మరియు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవడమే నా విజ్ఞప్తి. భారతదేశం ఐక్యత మరియు రాజ్యాంగం యొక్క మార్గంలో ముందుకు సాగేలా చూసేందుకు మనమందరం కలిసి చేరాలి, మతతత్వం మరియు ద్వేషం కాదు " అన్నారాయన. ఆదివారం సంభాల్‌లో జామా మసీదు సర్వేను వ్యతిరేకిస్తున్న ఆందోళనకారులు భద్రతా బలగాలతో ఘర్షణకు దిగిన హింసాత్మక ఘర్షణల నేపథ్యంలో రాహుల్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందారు మరియు 20 మంది పోలీసు సిబ్బందితో సహా అనేక మంది గాయపడ్డారు, నిరసనకారులు వాహనాలను తగులబెట్టారు మరియు పోలీసులపై రాళ్ళు విసిరారు. వారు టియర్ గ్యాస్ మరియు లాఠీ ఛార్జీలతో ప్రతిస్పందించారు. మసీదు గతంలో దేవాలయంగా ఉందని ఆరోపిస్తూ సీనియర్ న్యాయవాది విష్ణు శంకర్ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వే ప్రారంభమైంది.

# రాష్ట్రంలో అంబర్- రెనోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్–రెనోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెనోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు.అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

ఐచ్ఛిక ప్రశ్నల విధానాన్ని తొలగించి, 10 ప్రశ్నలకు బదులుగా 5 ప్రశ్నలు మాత్రమే ఇవ్వడం ప్రారంభించారు.అలాగే, న్యూమరికల్ వాల్యూ ప్రశ్నలకు నెగెటివ్ మార్కింగ్ విధానం ప్రవేశ పెట్టారు. అంటే, మల్టిపుల్ చాయిస్ ప్రశ్నల మాదిరిగానే ఈ ప్రశ్నలకు తప్పుల కోసం మార్కుల కోత ఉంటుంది. అదే విధంగా, వయోపరిమితి గురించి సడలింపులు తీసుకున్నారు. ఇప్పుడు 12వ తరగతి అర్హత ఉన్న ఎవరైనా వయసుతో సంబంధం లేకుండా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది, జేఈఈ పరీక్షా నగరాల సంఖ్యను 300 నుంచి 284కు తగ్గించారు. అంతేకాక, ఇతర దేశాల్లోని పరీక్ష కేంద్రాల సంఖ్యను 24 నుండి 14కు కుదించారు. ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, హాంకాంగ్‌లోని పరీక్ష కేంద్రాలు తొలగించి, బహ్రెయిన్, జర్మనీ, ఇండోనేషియా, యుఏఈ లలో కొత్త కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# కాశ్మీర్‌కు 370ని ఆనాడే అంబేడ్కర్ వ్యతిరేకించారు

## కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

న్యూఢిల్లీ : రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన డా.బీఆర్ అంబేడ్కర్ జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించడాన్ని వ్యతిరేకించారని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతకు అది విరుద్ధమని ఆయన భావించారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని అంబేడ్కర్ లేనప్పుడు రాజ్యాంగ పరిషత్తు హడావుడిగా ఆమోదించిందన్నారు. విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం' పేరుతో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ఈ విధంగా మాట్లాడారు. రాజ్యాంగ పరిషత్తు ముందుకు వచ్చిన అన్ని అంశాలపై తొలుత మాట్లాడింది అంబేడ్కర్. నిత్యం అనేక గంటలపాటు లేదా ఒక్కోసారి రోజు మొత్తం దీనిపై చర్చలు జరిగేవి. ఈ చర్చలకు అంబేడ్కర్ సమాధానాలు ఇచ్చేవారు. డిబేట్లలో ఆయనే ఎక్కువగా మాట్లాడినట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ, ఆర్టికల్ 370ని మాత్రం ఆయన వ్యతిరేకించారని అర్జున్ రామ్ మేఘ్వాల్ పేర్కొన్నారు. అయితే, దీనిని ఆమోదించాలని జవహర్‌లాల్ నెహ్రూ పట్టుబట్టారని, ముసాయిదా కమిటీలోని మరో సభ్యుడికి దీని ఆమోదం బాధ్యత అప్పగించారని అన్నారు. ఆమోదం తెలిపే సమయంలో అంబేడ్కర్ అక్కడ లేరని, ఆసుపత్రికి వెళ్లారని అన్నారు. బీఆర్ అంబేడ్కర్ నిజమైన దేశభక్తుడని కేంద్ర మంత్రి కొనియాడారు.

# కాంగ్రెస్ విజయోత్సవాలను ప్రజలు సంవత్సరికంలా భావిస్తున్నారు

## - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదికావస్తున్న ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ప్రజలను మోసం చేస్తూ విజయోత్సవాల పేరుతో ప్రభుత్వం సంభరాలు చేస్తుందని, మీకు దమ్ముంటే విజయోత్సవాలు ప్రజల మధ్య నిర్వహించాలని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు ఈ విజయోత్సవాలను సంవత్సరికంలా భావిస్తున్నారని, డిసెంబర్ నుండి ఈ అసత్యపు ప్రచారాన్ని తాము కూడా గ్రామ గ్రామాన ప్రజల సమక్షంలోనే సంవత్సరికంలా నిర్వహిస్తామని తెలిపారు.తెలంగాణా అనేక ఉద్యమాలలో కరీంనగర్ జిల్లాకు విజయాల చరిత్ర ఉందని, తెలంగాణ సాధించాలన్న గొప్ప లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2001లో మొదటి సింహ గర్జన కరీంనగర్ నుండే ప్రారంభించారని,2009లో యూపిఏ ప్రభుత్వం తెలంగాణ ప్రకటన ఇచ్చి వెనుకకు తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర సాధనకు ఇదే నా చివరి పోరాటం కావాలనే సంకల్పంతో కరీంనగర్ గడ్డ నుండే కేసిఆర్ మళ్ళీ దీక్ష చేపట్టారని గాంధీజీ సత్యాగ్రహ దీక్ష ఎంత బలమైనదో కరీంనగర్ నుండి కేసిఆర్ చేపట్టిన దీక్ష కూడా అంతే బలమైనదిగా తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని, తెలంగాణ సాదించిన కేసిఆర్ కు కృతజ్ఞతా భావంతో ఈ నెల 29న అల్గునూర్ లో దీక్షా దివాస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఏర్పాటు చేస్తుందని,ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతారని కాబట్టి జిల్లాలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షా దివాస్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, మాజీ సర్పంచ్ దేవ సత్తీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి శాతరాజు యాదగి ,బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి సదయ్యగౌడ్, నాయకులు పిట్టల మదు,కనకం అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల మహాపాదా యాత్రను విజయవంతం చేయండి

## - తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నుండి వేములవాడ వరకు జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాపాద యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులు ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ నుండి వేములవాడ వరకు ఈనెల 27 , 28 తేదీ లలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి అని కోరుతూ ఈ మహాపాద యాత్ర చేయడం జరుగుతుందని . ఈ పాదయాత్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్టేట్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వం లో ప్రారంభం కాబోతుందని. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టో లో పొందుపరిచిన హామీలైన ప్రతి ఉద్యమకారుడు కి 250 చ.గ. ల ఇంటి స్థలం తో పాటు గృహ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయల పెన్షన్ మంజూరు చెయ్యాలని అంతేగాక తదితర డిమాండ్ ల అమలుకై ఈ మహా పాదయాత్ర ను ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ మహాపాద యాత్ర విజయంతం చేయుటకై ఉమ్మడి ఖమ్మం జిల్లా లోనీ తెలంగాణ ఉద్యమకారులు అందరూ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం కి కనువిప్పు కలిగేలా జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర చౌహాన్, రాచమల్లు ఉమా యాదవ్, వద్దే బోయిన వరలక్ష్మి, పెళ్లూరి విజయ కుమార్, కామని అనంతలక్ష్మి, స్వరూప, పద్మ, ధనలక్ష్మి, ఆకారపు కృష్ణ వేణి, యకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి, గుడిగంట బహూకరణ





**పెద్దపల్లి నవంబర్ 25 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్బండ్, ఎల్లమ్మ చెరువు సమీపంలో ని శ్రీ కట్ట మైసమ్మ ఆలయానికి,పోగుల సప్న మహేష్ దంపతులు, గంటను బహుకరించారు. అదేవిదంగా శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, జంట నాగులులకు, శ్రీ మడలేశ్వర స్వామి ఆలయానికికూడా గుడిగంట, బహుకరించారు ఆలయ పూజారి వేదమంత్రాల మధ్య ఆశీర్వదించి, పోగుల సప్న మహేష్ దంపతులకు, పూలమాల,శాలువాతో సత్కరించి, ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీ కట్ట మైసమ్మ తల్లి శుభ ఆశీస్సులు, మీ కుటుంబానికి ఉండాలని, మీ కుటుంబం ఆర్థికంగా, మీ పిల్లలు ఉన్నత విద్య చదివి, మంచి ఉద్యోగస్తులు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శ్రీ మసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లా వేళల ఉండాలని కోరుకుంటున్నామాని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు. గండు రంగయ్య గుడికందుల శ్రీనివాస్, ఎల్లబోతారం మొగిలి ముక్కెర లక్ష్మయ్య, దొడ్డుపల్లి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలి

## - కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తిమ్మాపూర్ మండలానికి చెందిన 105 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతోపాటు 20 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మోరపెల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేయగా స్థానిక ఎంపిడివో విజయ్ కుమార్, ఉప తహసీల్దార్ కె.లక్ష్మణ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో అందించే ఆర్థిక సహాయాలు నిరుపేద కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని,గతంలో ఎన్నడూ లేని విధంగా లబ్ధిదారులకే నేరుగా సత్వరమే చెక్కులు అందించే విధంగా కృషి చేస్తున్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.105 మంది లబ్ధిదారులక 24.85 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించడం జరిగిందని ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా వృద్ధిలోకి రావాలని రమణారెడ్డి కోరారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, జిల్లా పార్టీ కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, పార్టీ నాయకులు బండారి రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, రెడ్డిగాని రాజు, గుంటి మల్లేశం, రాములు యాదవ్, దివాకర్, ప్రభాకర్, ఆశిక్ పాషా, బుడిగె సంపత్, వంగల కిషన్ రెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, కుమార్, కొత్తపల్లి రాయమల్లు, గోదారి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 90 శాతం పూర్తి

## - కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్
## - సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సర్వే ఎన్యుమరేటర్ లు పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2 లక్షల 46 వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64 వేల 857 ఇండ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలలో 81, 310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలను త్వరగా పరిష్కరించాలి

## - ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి , సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు , ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయిన వాల్మీకి నందిని హై స్కూల్ విద్యార్థులు



**కరీంనగర్ టౌన్, నవంబర్ 25(ది క్రైమ్ న్యూస్):** టి10 టెన్నిస్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించే అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ కు కరీంనగర్ కు చెందిన వాల్మీకి నందిని హైస్కూల్ నుండి నగవత్ అన్వేష్ నాయక్, ( ఆల్ రౌండర్ ) మలోత్ రాజేష్ నాయక్, (బ్యాట్స్ మాన్) బుక్య అజయ్ నాయక్, (కిపర్ ) గూగులోత్ ఆకాష్ నాయక్, (బౌలర్ ) గూగులోత్ సంజయ్ నాయక్,(బ్యాట్స్ మెన్) సెలెక్ట్ కావడం జరిగింది దీనికి సంబంధించిన మ్యాచులు లక్నోలో జనవరి 7 నుండి 10 వరకు జరగనున్నాయి.ఇందులో సెలెక్ట్ అయిన విద్యార్థులను వాల్మీకి నందిని హై స్కూల్ కారెస్పాండెంట్ యాదగిరి శేఖర్ రావు, లావణ్య మేడం, స్థానిక కౌన్సిలర్ అభినందించారు.

# మర్యాద పూర్వకంగా కలిసిన యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు



**కరీంనగర్ టౌన్, నవంబర్25(ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ లో యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకురాలు ఎమ్మెల్సీ కవిత నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర గొట్టం మహేష్, పోన్నం అనీల్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..

నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్–సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్–సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే. పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది. వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడుతున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది. మరోవైపు, పిల్లల చదువుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపు తాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్–సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్–సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం, సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

## మహా పీఠంపై ఎవరు? తెరపైకి కొత్త ముఖాలు !



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' బంపర్ మెజార్టీ సాధించింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతు ఇస్తారా?ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది. హారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. మహా వికాస్ అఘాడి పరిస్థితీ అదే. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు. అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు. అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. 'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేము. బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చు. అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శివసేన, ఎన్సీపీలో సీఎం అభ్యర్థులు ఒక్కొక్కరే ఉన్నారు కానీ బీజేపీలో ఆ సంఖ్య పెద్దదే. ఫడణవీస్ కాకుండా వినిపించే మరో పేరు వినోద్ తావ్డే. హారాష్ట్ర రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు 'ఎదిగిన' వినోద్ తావ్డే 2014 నుంచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాగలరా? ఎన్నికలకు కేవలం ఒక రోజు ముందు, గోరేగావ్‌లోని వివంతా హోటల్ దగ్గర తావ్డే డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ బహుజన్ వికాస్ అఘాడి కార్యకర్తలు వినోద్ తావ్డేను చుట్టుముట్టారు. ఈ కేసు జనం నోళ్లలో నానింది. ఈ కేసు కారణంగా వినోద్ తావ్డేతో పాటు బీజేపీకి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు, మహాయుతి కూటమి అధికారంలోకి వస్తే పాత ముఖాన్ని తిరిగి తీసుకురావచ్చు లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఇవ్వవచ్చు అని తావ్డే అన్నారు. ఆయన ప్రకటన తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది. వినోద్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆసక్తిగా ఉన్నారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, వినోద్ తావ్డే ఇప్పుడు ముఖ్యమంత్రి కాగలరా అనేది కాలమే నిర్ణయించాలి. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే పేర్లు చర్చలో ఉన్నాయి. ఖడ్సే ప్రస్తుతం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో ఉన్నారు. దాంతో ఆయనకు ఇప్పుడు ఎలాంటి అవకాశం లేదు. పంకజ ముండేకు కూడా అవకాశం రావొచ్చని అంటారు కొందరు విశ్లేషకులు. లోక్‌సభ ఎన్నికలలో పంకజ ముండే ఓడిపోయారు. అయినప్పటికీ మహారాష్ట్ర బీజేపీలో ఆమె కీలక మహిళా నేత.ముఖ్యమంత్రి పదవికి మహిళా నేతలను పరిగణనలోకి తీసుకుంటే ఆమె ముందుంటారు. అయితే, మహారాష్ట్రలో బీజేపీ కొత్త ముఖంతో ప్రయోగాలు చేసే అవకాశాలు తక్కువే.

## సీఎం రేసులో ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే

ముంబై : మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి అనూహ్య విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. అయితే, ఇప్పుడు సీఎం ఎవరన్నది..? ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ముఖ్యమంత్రి పదవికోసం దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ షిండే ఇద్దరూ పోటీ పడుతున్నారు. దీంతో ఎవరు సీఎం అవుతారన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. మహా తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే అజిత్ పవార్ మద్దతు తెలిపినట్లు తెలిసింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో 288 సీట్లకు మహాయుతి కూటమి 235 సీట్లు నెగ్గి విజయాన్ని కైవసం చేసుకుంది. అందులో బీజేపీ 132 సీట్లతో ప్రధాన పార్టీగా ఆవిర్భవించింది. అయితే అధికారం చేపట్టడానికి 145 మ్యాజిక్ ఫిగర్ కాగా, బీజేపీ దానికి ఎంతో దూరంలో లేదు. ఈ నేపథ్యంలో బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీసే ముఖ్యమంత్రి అవుతారని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే సీఎంగా షిండేనే కొనసాగించాలని బీజేపీలోని కొందరు నేతలు సూచిస్తున్నారు. ఈ సస్పెన్స్‌కు 24 గంటల్లో తెరపడే అవకాశం ఉంది. మరోవైపు మహారాష్ట్ర సీఎం ప్రమాణస్వీకారం ఉంటుందని పార్టీ వర్గాలు తెలియజేశాయి. మహారాష్ట్ర కొత్త ప్రభుత్వం సోమవారం ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయని శివసేనకు చెందిన మంత్రి దీపక్ కేసర్కర్ తెలిపారు. తొలి విడుతలో ముఖ్యమంత్రితో పాటు 21 మంది మంత్రులతో ప్రభుత్వం కొలువుదీరనున్నదని విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యమంత్రితో పాటు వీరు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి మినహా మరో 43 మందికి మంత్రివర్గంలో చోటు కల్పించవచ్చు. ఇందులో బీజేపీ నుంచి 21, శివసేన (షిండే) పార్టీ నుంచి 12, ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీ నుంచి 10 మందికి మంత్రులుగా అవకాశం లభించవచ్చని తెలుస్తున్నది.

## బ్యాగులు గుర్తించిన అధికారులకు షాక్..

### ప్రయాణికుల వద్ద విష సర్పాలు

హైదరాబాద్ : శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులను చెక్ చేసిన అధికారులు షాక్‌కు గురయ్యారు. ఎయిర్‌పోర్టులో పా ములు పట్టుబడటంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. సోమవారం ఉదయం బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమాన ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఇద్దరు మహిళల వద్ద విష సర్పాలను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆ మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వాటిని ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నిస్తున్నారు. బ్యాంకాక్ నుంచి పాములు తీసుకొస్తున్న వారిని సెక్యూరిటీ సిబ్బంది ఎందుకు గుర్తించలేకపోయారని అనుమానం వ్యక్తమవుతున్నది. వారిద్దరు పథకం ప్రకారంమే పాములను తీసుకొచ్చారా అనే కోణంలో దర్యాప్తుచేస్తున్నారు.

## వేములవాడ రాజన్నకు పోటెత్తిన భక్తులు


వేములవాడ : వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాజన్న సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బారులు తీరడంతో గర్భాలయంలో ఆర్జిత, అన్న పూజల సేవలను అధికారులు రద్దు చేశారు. స్వామివారి దర్శనానికి 3 గంటలకుపైగా సమయం పడుతున్నది. భద్రాచలంలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నదిలో కార్తిక దీపాలు వదిలారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు.. కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. గరళకంఠుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా, నవంబర్ 2న ప్రారంభమైన కార్మిక మాత్రం ఈ వారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కార్మిక మాస చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చారు.

## డైరెక్టర్ రాంగోపాల్ వర్మ అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి : ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. అయితే ఈ కేసులో పోలీసుల విచారణకు వర్మ డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఈరోజు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం పంపారు. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు సరాసరి హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. ఆయన్ని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో రాంగోపాల్ వర్మ మెసేజ్ పెట్టాడు. విచారణకు సహకరిస్తానని, వారం రోజులు గడువు ఇవ్వాలని పోలీసులను కోరాడు. వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ సారి కూడా డుమ్మా కొట్టడంతో పోలీసులు నేరుగా వర్మ ఇంటికి వెళ్లారు.

## ప్రపంచం.. పంచ సూక్తాత్మకం

'సూక్తం' అంటే మంచిమాట. 'బాగా చెప్పింది' అనే అర్థం కూడా ఉంది. సమగ్రంగా నిరూపణ చేయడాన్ని కూడా 'సూక్తం' అని అంటారు. ఈ అర్థాలన్నిటినీ సమన్వయం చేస్తే.. మనిషికి సమున్నతమైన మార్గదర్శనం చేసే బోధన 'సూక్తం' అని చెప్పొచ్చు. ప్రకృతి పరిణామ కమం, దానిపై మనిషికి ఉండాల్సిన అవగాహన, చేయాల్సిన పనులు, చేయకూడని చర్యలు, సాధించాల్సిన అద్వైతభావన మొదలైన విషయాలన్నిటినీ వేదాల్లోని సూక్తాలు వివరిస్తాయి. భక్తుడి మనసు ఎప్పుడూ నిశ్చలంగా ఉండటానికి, పరమాత్మ మీద లగ్నం కావడానికి భారతీయ రుషులు ప్రతిపాదించిన ప్రాథమిక సూచన వేద సూక్త పఠనం. నిజానికి ఇవి వేదాల్లో ఒకే చోట, ఒకే మంత్రభాగంగా ఉండవు. విభిన్న భాగాల నుంచి గ్రహించిన మంత్రాలతో సూక్తం తయారవుతుంది. వేదంలో చెప్పిన కొన్ని పరమ ప్రామాణికమైన అంశాలు, మనిషికి అత్యవసరంగా అందాల్సిన సందేశాన్ని గుర్తించి మహర్షులు చేసిన క్రోడీకరణే సూక్తాలు. నాలుగు వేదాల్లో వందలాదిగా ఉన్న సూక్తాల్లో పురుషసూక్తం, శ్రీసూక్తం, నారాయణసూక్తం, భూ, నీలాసూక్తం పంచసూక్తాలుగా ప్రసిద్ధిపొందాయి. పురుష సూక్తం.. 'పురుష' అనే పదానికి భగవంతుడు అని అర్థం చేసుకోవాలి. విశ్వానికి మూలశక్తి అయిన విరాట్పురుషుడి స్వరూప, స్వభావ వర్ణన, విశ్లేషణ ఈ సూక్తంలో ప్రధానంగా ఉంటాయి. సాధారణభావనలో మనం ఊహించుకునే విష్ణుమూర్తి, పురుషసూక్తం ప్రకటించే నారాయణుడు ఇద్దరూ వేర్వేరు. ఈయన త్రిమూర్తుల్లో ఒకరైన విష్ణువు కన్నా పూర్వమే ఉన్నాడు. విశ్వం ఆవిర్భావానికి మూలకారణశక్తి ఇతనే.



ఆధ్యాత్మికం

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన సిపి డీసీపీ

## - ప్రజల ప్రాణరక్షణనే పోలీస్ లక్ష్యం - బాధితులకు న్యాయం చేయడమే పోలీసుల అంతిమ లక్ష్యం







**పెద్దపల్లి నవంబర్ 25 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి) పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ తో కలిసి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. అంత కు ముందు సీపీ డీసీపీ లను స్థానిక సీఐ సుబ్బారెడ్డి ఎస్సై అశోక్ రెడ్డి పూలమొక్కలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని క్రైమ్ రేటు ను మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండలంలో దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని, ఏమైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలతో న్యాయాది, కారులుతో సమన్వయం పాటిస్తూ వాటిని పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని, గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టాలని సూచించారు. కోడిపందాలు, జూదం అలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే అధికారుల, సిబ్బందిని వ్యక్తిగత వారీగా వారి పని సామర్థ్యాన్ని గురించి తెలుసుకున్నారు. ఎవరికి కేటాయించిన విధులను వారిని సక్రమంగా నిర్వర్తించాలని తెలియజేసారు. విధులు పరంగా ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ వలకు చిక్కిన నీటిపారుదల శాఖ అవినీతి తిమింగలం

## - 20వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఇరిగేషన్ ఏఈ నరసింహారావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో మరో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. జిల్లాలో అధికారుల అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతోంది. గతంలో పెద్దపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి, ఆర్డీవో అవినీతికి పాల్పడి లంచం డబ్బులు తీసుకొని ఏసీబీ అధికారులకు చిక్కగా, మొన్ననే అంతర్గాం మండల తాసిల్దార్, ఆర్ ఐ లు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంఘటనలు మరువకముందే మళ్లీ సోమవారం పెద్దపల్లి నీటిపారుదల శాఖ ఏఈ నర్సింగరావు 20వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. అధికారుల అవినీతి పెరిగి పోతుండడంతో ఏసీబీ అధికారులు కూడా తమ స్పీడ్ పెంచేశారు. ఇటీవల కాలంలో ఏసీబీ అధికారులు నిత్యం దాడులకు పాల్పడుతూ అవినీతి అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. సోమవారం నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ నర్సింగరావును జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో గల టీ కొట్టు వద్ద రోడ్డుపైనే ఓ కాంట్రాక్టర్ వద్ద నుంచి 20వేల రూపాయల లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. కాంట్రాక్టర్ చేసిన ఓ పని నిమిత్తం బిల్లు ఎంబి రికార్డు చేయడం కోసం ఏఈ నర్సింగరావు లంచం డిమాండ్ చేశారు. దీంతో తమ్మడ బోయిన శ్రీనివాస్ యాదవ్ అనే కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. రోడ్డుపైనే ఏఈకి కాంట్రాక్టర్ తమ్మడ బోయిన శ్రీనివాస్ యాదవ్ రూ.20,000లు అందజేశారు. అక్కడే మాటు వేసిన ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకుని నీటి పారుదల శాఖ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్నారు.





# ఆపదలో ఆదుకోవడం మన అందరి విధి

## - లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** ఆపదలో ఆదుకోవడం మన అందరి విధి అని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్రాల అర్జున్ మిత్రులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్రాల అర్జున్ కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని రామకృష్ణారెడ్డి కోరారు. అర్జున్ మిత్రులు సైతం వీలైనంత అన్ని చందాలు వాసులు చేసి అతనికి చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, లయన్ మత్స్యగిరి రాము, లయన్ జబ్బార్ ఖాన్, లయన్ చొప్పరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే దొంగలను పట్టుకుంటాం

## - గోదావరిఖని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో జరిగిన దొంగతనంలో నిందితుల్ని త్వరలోనే పట్టుకుంటామని గోదావరిఖని టూటౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు అన్నారు. మండల కేంద్రంలోని సాగి అంజలి ఇంట్లో లేని సమయంలో దొంగలు పడి సుమారు 10 తులాల బంగారంతో పాటు లక్ష పదివేల రూపాయల నగదును దొంగలు తస్కరించారు. దొంగతనం జరిగిన సాగి అంజలి ఇంటిని టూటౌన్ సీఐ ప్రసాద్ రావు తో పాటు స్థానిక ఎస్సై కొట్టే ప్రసాద్ సిసిఎస్ ఎస్ఐమామిడాల చంద్రశేఖర్ హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ గౌడ్ తో పాటు క్లూస్ టీం మరియు డాగ్ స్కాడ్ క్లుప్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ ప్రసాదరావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించడం జరుగుతుందని అలాగే డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీం ద్వారా ఆనవాళ్లను బట్టి దొంగలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ కోరారు.

# పాఠశాలను సందర్శించిన డిఈఓ జనార్ధన్ రావు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సి హెచ్ వి ఎస్. జనార్దన్ రావు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, ఎన్ఎంఎంఎస్ పరిక్ష, విద్యార్థుల ప్రత్యేక తరగతుల నిర్వహణపై విద్యార్థులను ఆరా తీశారు.డిఈఓ వెంట మండల విద్యాశాఖ అధికారి ఎం. మధుసూదనాచారి, ప్రధానోపాధ్యాయులు డి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంపై సాంస్కృతిక కళాకారులు ప్రచారం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనపై కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కాల్వ శ్రీరాంపూర్, గంగారం పెగడపల్లిలో ప్రజా పాలన విజయోత్సవాలలో సాంస్కృతిక కళాకారులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగాశ్రీరాంపూర్ మండలంలోని గంగారం పెగడపల్లి గ్రామాలలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం ఆర్ గ్యారంటీలు. ప్రజా సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు ఈనెల 19 తారీకు నుండి 7 తారీఖు వరకు విజయోత్సవ కళాయాత్ర జిల్లావ్యాప్తంగా కొనసాగుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కళాకారులు ఇల్లందుల మల్లేష్ గౌడ్, గుండ్ల స్నేహలత, బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న, ఢిల్లీ వెంకటస్వామి, నారగోని సరిత, కన్నూరి రేణుక, సాయిల శ్రీనివాస్, జక్కుల సప్న, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అనుమాండ్ల వెంకట్ రెడ్డి, 14 వార్డులో విశ్రాంత ఉద్యోగి రుద్రోజు శ్రీనివాసులు లు ఇటీవల మృతి చెందడంతో సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు.ఎమ్మెల్యే వెంట తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సుంచు సంతోష్,సోమ రాజశేఖర్,ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, తొర్రూరు మాజీ సర్పంచ్ చాపల బాపి రెడ్డి, నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,హనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్,దొంగరి శంకర్,బిజ్జల అనిల్, ప్రహ్లాద రావు, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, జాటోత్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదవ సంఘం నాయకులు



**ఎండపల్లి, నవంబర్25(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గోడిశాలపేట గ్రామ గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు నాగుల గట్టయ్య కూతురు, ఎండపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్ మేనకోడలు కావ్య శ్రీ( మానస)- హరీష్ ల వివాహం సోమవారం జరగగా, ఉమ్మడి వెల్గటూర్ మండల( వెల్గటూర్, ఎండపల్లి) యాదవ సంఘం నాయకులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎలుక భగవాన్ యాదవ్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి అల్లంల శేఖర్ యాదవ్, వెల్గటూర్ మండల అఖిలభారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షుడు నక్క లక్ష్మణ్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు జక్కుల కుమార్ యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు రాపాక మహేందర్ యాదవ్, ఎండపల్లి మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్, అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లంల రాయమల్లు యాదవ్, యాదవ సంఘం నాయకులు అల్లే శ్రీనువాస్ యాదవ్, అల్లంల రాజయ్య యాదవ్, ఎలుక శంకర్ యాదవ్, కనవేని లింగయ్యయాదవ్, గాడిపెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభకు పకడ్బందీగా స్థలం ఎంపిక

**- డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన**

**- గ్రూప్ 4తో పాటు వివిధ పరీక్షలు రిక్రూటైన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత**

**- ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, నవంబర్- 25: ( ది క్రైమ్ న్యూస్ ):** డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగునున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని పకడ్బందీగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం లో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని అన్నారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా





తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసమే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె

**- పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల సాధన కోసమే సమ్మె చేయడం జరుగుతుందని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు.కేశోరాం సిమెంట్ కర్మాగారంలో సోమవారం కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక నాయకులు పర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ మెరుగైన బోనస్ ఇవ్వాలని గత నెల రోజులుగా పలు దఫాలుగా చర్చలు జరిపి ,పది రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటిన తరుణం లో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి హామీలు ఇస్తూ , మాట తప్పుతూ కార్మికులకు న్యాయం చేయక పోవడం తో పాటు మెరుగైన బోనస్ చెల్లించడం లేదని,కార్మికుల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ,నాయకత్వ పోరాటాలకు సైతం పూర్తి స్థాయిలో స్పందించని తరుణం లో ఈరోజు ఉదయం 6 గంటలకు కార్మికులందరూ విధులకు గైర్హాజరయ్యారని నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు .52000 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తో సమ్మె కొనసాగుతోంది . ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ,బాడీ మెంబర్లు ,పర్మనెంట్ కార్మిక సోదరులు, కన్నాల రాణపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డున పడ్డాం ఇందిరమ్మ ఇల్లు ఇప్పించండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డామని తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కంజుల స్వరూప తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. నా యొక్క భర్త అయినా కౌజుల శ్రీనివాస్ కు మతిస్థిమితం లేక తమ ఇంటికి నిప్పు పెట్టినాడని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీంతో ఇంట్లో సామాగ్రి మరియు నగదు పూర్తిగా కాలిపోయిందని పేర్కొన్నారు. తమ భర్త అనారోగ్యంతో బాధపడుతుండగాఅతనిచికిత్సనిమిత్తం10లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తమకు ఇందిరమ్మ గృహం ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెలను సన్మానించిన కళాకారులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** తెలంగాణ సాంస్కృతిక కళామండలి సారధి డాక్టర్ వెన్నెలను కమాన్ పూర్ మండల నాసిక్ వెంకన్న బృందం కళాకారులు రంగా సన్మానించారు. ప్రజా నౌక గద్దర్ కూతురు డాక్టర్ వెన్నెల కు ఇటీవల తెలంగాణ సాంస్కృతిక కళామండలి చైర్మన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవిని అప్పగించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున కంటోన్మెంట్ అభ్యర్థిగా పోటీ చేసి వెన్నెల ఓడిపోయారు. దీంతో ఆమెను కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసి ఆమెకు సాంస్కృతిక కళామండలి చైర్మన్ పదవిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో నల్లూరి రామ్మూర్తి, దాసరి రామస్వామి, రవి వర్మ, రొంతల శ్యామ్, రాజు ,భూపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిన్నింగ్ మిల్లులను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ అధికారి...



**జమ్మికుంట నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పరిధిలోగల ఉన్న సరిత కాటన్ ఇండస్ట్రీస్, సీతారామ కాటన్ ఇండస్ట్రీస్, రాజశ్రీ కాటన్ మిల్లులను జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ సందర్శించారు.వారి వెంట మార్కెట్ ఉన్నతశ్రేణికార్యదర్శిఆర్మల్లేశం తదితరులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు..

**జమ్మికుంట నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట బ్లూ కోర్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా, వ్యవసాయ మార్కెట్ సమీపంలో ఎదురుగా రెండు ఇసుక ట్రాక్టర్లు ఆపి, వాటి యొక్క పేపర్లు చెక్ చేయగా, పేపర్లు లేనందున, అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని గుర్తించి విలాసాగర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి సమ్మయ్య, వేల్పుల ఓదెలు ల పై కేసు నమోదు చేసినట్లు సీఐ వరగంటి రవి తెలిపారు.

## ఆన్లైన్ ఎంట్రీలో సర్వే వివరాల నమోదు

**- డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** సమగ్ర కుటుంబ సర్వే ఆన్లైన్ ఎంట్రీ త్వర గతిన చేయాలని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్ కోరారు. సోమవారం కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆన్లైన్ ఎంట్రీ లను ఆయన పరిశీలించారు. కమాన్ పూర్ మండలంలో 9 గ్రామాల్లో 8975 దరఖాస్తులు రావడం జరిగిందని ఇందులో భాగంగా గత మూడు రోజులుగా జరుగుతున్న ఎంట్రీలో ఇప్పటివరకు 11 95 దరఖాస్తులు ఎంట్రీ అయినట్లు ఆయన తెలిపారు. పై స్థాయి అధికారుల ఆదేశానుసారం వెంట వెంటనే ఎంట్రీ పూర్తి చేయాలని కోరారు. ఎంట్రీ రిపోర్ట్ వెంట వెంటనే పై అధికారులకు పంపించాలని ఆయన అన్నారు. ఆయన వెంట ఇన్చార్జి ఎంపీడీవో కాటం భాస్కర్ గ్రామ కార్యదర్శులు కుమార్, అంబటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి నిత్యవసర సామాన్లు అందజేత

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కముజుల శ్రీనివాస్ కుటుంబానికి 26 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి స్వామి సోమవారం అందజేశారు. ఇటీవల శ్రీనివాస్ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీటీసీ సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి ఫౌండేషన్ అధ్యక్షుడు బోనాల మల్లయ్య ఆదేశాను సారం నెల ఈ .రోజులకు సరిపడా కిరాణా సామాన్లతో పాటు కూరగాయలు బియ్యం అందజేశారు. అలాగే బాధితులకు అండగా ఉంటానని బోనాల వెంకటస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, పల్లి లక్ష్మణ్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, మేడగొని శ్రీను, చంద్రమౌళి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు...



**జమ్మికుంట నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ హుజరాబాద్ పద్మ సాయి శ్రీ కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ తీర్థప్రసాదాలు అందించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## - గోదావరిఖని ఏసీపీ మడత రమేష్



**ముత్తారం.నవంబర్.25.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం దరియాపూర్ ఆదర్శ పాఠశాలలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు ముత్తారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై,సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఇప్పుడున్న ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగి పోయిందని అన్నారు. ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేక పోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు.దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం పిన్ నెంబర్ సీవీవీ బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది అని కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో,సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 కు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఏసీపీ తెలిపారు.సైబర్ క్రైమ్ నియంత్రణకు యువత బ్రాండ్ అంబాసిడర్ లు కావాలని అన్నారు. కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చెడు అలవాట్లకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అనంతరం హాస్టల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను అందించారు. హాస్టల్ గదులను,పరిసరాలను తనిఖీ చేశారు.హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు ఉండడంతో వెంటనే ట్రాక్టర్ సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు,ముత్తారం ఎస్ఐ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు, స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఒప్పంద ఉద్యోగుల వేతన ఖాతాలు తెరవడానికి సహకరించండి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్25:-** రామగుండం-త్రీ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ల ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కాంట్రాక్టర్లు తమ వద్ద పని చేస్తున్న ఉద్యోగులచే హెచ్.డి.ఎఫ్.సి. వేతన ఖాతాలు తెరిపించి, ఉద్యోగుల నెలసరి వేతనాలు ఆ ఖాతాలలో జమ చేయడంలో కాంట్రాక్టర్లకు, ఒప్పంద ఉద్యోగులకు సహకారం అందించాలని హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు మేనేజర్లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కోరారు. వేతన ఖాతాలు తెరిపించడానికి ప్రత్యేకంగా పర్సనల్ విభాగం అధికారి గుర్రం శ్రీహరి ని నోడల్ ఆఫీసర్ గా నియమించామని, కాంట్రాక్టర్లు ఖాతాలు తెరవడంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వారిని సంప్రదించాలని సూచించారు. సోమవారం నాడు జి.యం. కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశానికి హాజరైన హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు గోదావరిఖని, మంథని బ్రాంచ్ మేనేజర్లు విద్యాసాగర్, శ్రీకాంత్ లు వివిధ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల కాంట్రాక్టర్లు మాట్లాడుతూ వారి కరెంటు అకౌంట్లు తెరవడానికి బ్యాంకులో సంప్రదించినప్పుడు సంబంధిత బ్యాంకు సిబ్బంది సహకరించట్లేదని వాపోయారు. అదేవిధంగా జీతాలు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి కనీసంగా మూడు రోజులు తీసుకుంటున్నారని అన్నారు. తదుపరి బ్యాంకు మేనేజర్లు వారి దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ముమ్ముందు ఏవైనా సమస్యలు ఎదురైతే వారిని సంప్రదిస్తే తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతామని తెలిపారు. అంతే కాకుండా సంబంధిత అధికారులు గాని కాంట్రాక్టర్లు గానీ ముందుగా తెలియజేస్తే వారి వద్దకే బ్యాంకు సిబ్బందిని పంపించి ఖాతాలు తెరిపించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు వారి కరెంటు అకౌంట్లు, ఉద్యోగుల వేతన ఖాతాలు సులభతర పద్ధతిలో తెరిపించేలా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేశ్, విభాగాధిపతులు రాజేంద్రకుమార్, సుదర్శనం, కళ్యాణ్ అధికారులు గుర్రం శ్రీహరి, మురళి, సాయి కృష్ణ, బ్యాంకు ప్రతినిధి ప్రభాకరన్, వివిధ విభాగాల కాంట్రాక్టర్లు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం విధానం

## - రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పని చేయాలి

## - అట్టహాసంగా ప్రమాణస్వీకార కార్యక్రమం



**హుజురాబాద్ నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** రైతును రాజుగా చేయడమే తమ ప్రభుత్వ విధానమని,రైతులకు నమ్మకం కలిగించేలా మార్కెట్ కమిటీ పనిచేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం నాడు హుజురాబాద్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇటీవల కేటీఆర్ చేసిన ట్వీట్ పై స్పందించారు ప్రణవ్,తాను ప్రజల పక్షాన పోరాడే వ్యక్తినని సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచకుండా రీల్స్ చేస్తూ టైంపాస్ చేసే ఎమ్మెల్యేకు పేద ప్రజల కష్టాలు ఏం తెలుసని అన్నారు.ఉపఎన్నిక సమయంలో ఇక్కడ పోటీ చేసి ఓడిపోయిన గెల్లు శ్రీనివాస్ యాదవ్ చేత చెక్కులను ఎలా పంపిణీ చేశారని ప్రశ్నించారు.తాను ఓడిన పేద ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు.పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు తాను అండగా ఉంటారని తెలిపారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు...

**జమ్మికుంట నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కేశవపూర్ గ్రామములోని కస్తూరిభా గాంధి బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 39 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది. స్వల్ప జ్వర మున్న ముగ్గురికి ఆర్ డి టి కిట్స్ ద్వారా మలేరియా, డెంగీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి వ్యక్తి గత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడువాపు, టైఫా యిడు, జాండిస్ మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించి చెప్పినారు. చేతుల పరిశుభ్రత గురించి, హ్యాండ్వాష్ టెక్నిక్యూస్ గురించి చెప్పినారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక హార పదార్తాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు మరియు గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుంది అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేహించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటరు మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం సరళ, ఆశా కార్యకర్తలు, విద్యాలయ బాలికలు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** మండలంలోని పత్తేపురం గ్రామంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు సోమవారం పిఎసిఎస్ సెంటర్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు దాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, పెద్ది ప్రవీణ్, నాగిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించిన మహిళకు జైలు శిక్ష



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** రామగిరి మండలం కల్వచర్లకు చెందిన బాలసాని సత్తెమ్మ అనే మహిళ బైండోవర్ ఆంక్షలు ఉల్లంఘించినందుకు జైలు శిక్ష విధించినట్లు మంథని ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సత్తెమ్మ గుడుంబా విక్రయించినందుకు గతంలో రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచి బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల సత్తెమ్మ బైండోవర్ అంక్షలను ఉల్లంఘించి గుడుంబా అమ్మకాలు చేయడంతో కేసు నమోదు చేసి రామగిరి తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా లక్ష రూపాయల జరిమానా విదించగా జరిమానా కట్టనందున రామగిరి తహసీల్దార్ 284 రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైన గుడుంబా విక్రయించిన, రవాణ చేసిన, తయారు చేసినా లక్ష రూపాయల జరిమానా లేదా ఏడాది జైలు శిక్ష విధించబడుతుందని సీఐ ఏ రాకేష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భద్రత షీ టీం లక్ష్యం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** మహిళల భద్రతే షీ టీం లక్ష్యం అని ఫీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. సోమవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో కమన్ పూర్, రొంపికుంట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించాలి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** ప్రజా పాలన విజయోత్సవ భాగంగా ఉత్తమ ఉపాధి కూలీలను సన్మానించడం జరుగుతుందని డి ఎల్ పి ఓ కొమ్మెర సతీష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉపాధిహామీ కూలీలచే సిబ్బందిచే ప్రత్యేక సమావేశాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన విజయోత్సవాలు భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయని సతీష్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఉపాధి హామీ కూలీ నుండి అత్యధిక పనిచేసిన వారికి సన్మానం అలాగే గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ ని మొక్కల పెంపకంలో బాగా పనిచేసిన వాచ్మెన్ ను సన్మానించడం జరుగుతుందని డిఎల్పిఓ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సంబరాల్లో భాగంగా ప్రతి అమృత్ సర్ ఓవర్ చెరువు వద్ద చెరువు వాడకం దారులతో కూలీలతో ప్రభుత్వ అధికారులతో సంబరాలను నిర్వహించాలని అన్నారు. ఉదయం 11 గంటలకు రాజ్యాంగ పీఠికను చదివి వినిపించాలని డిఎల్పిఓ కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపీడీవో కాటం భాస్కర్, ఉపాధి హామీ ఏపీవో లావణ్య, కార్యదర్శిలు రాజ్ కుమార్ , అంబటి శంకర్, బచ్చల ప్రసాద్, రామ్మోహన్, అమల, అమీనా, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు...

హుజురాబాద్ నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్): హుజురాబాద్ మండలం రంగాపూర్ కల్వరి టెంపుల్ చర్చ్‌లో డాక్టర్ పి ఆర్ నెల్సన్ ఆధ్వర్యంలో కోతకాల పండుగ మరియు మినీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం మధ్యాహ్నా నుండి రాతి వరకు చాలా ఆడంబరంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా చిలువేరు శ్రీనివాస్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ వినయ్ కుమార్ తూముల హాజరయ్యారు. సంఘసభ్యులు నూతన వస్త్రాలతో కుటుంబాల సమేతంగా హాజరై రాత్రి వరకు జరిగిన కార్యక్రమాలు అయిపోయేవరకు వీక్షించారు. చర్చిని లైట్స్ తో స్టార్స్ తో అలంకరించారు. పిల్లల నాట్యాలు, యూత్ స్కిట్స్, ప్రత్రేకమైన పాటలతో సంఘసభ్యులను, గ్రామ ప్రజలను ఆనందపరిచారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ తూముల వినయ్ కుమార్ తన జీవితములో యేసుక్రీస్తు చేసిన అద్భుతములను చక్కగా వివరించారు. అది విన్న సంఘ యూత్ ఎంతో పరివర్తన చెందారు. అనంతరం అతి ప్రాముఖ్యమైన ఆథులు చిలువేరు శ్రీనివాస్ క్రైస్తవ భక్తులు క్రీస్తు చెప్పిన అనేక ప్రవచానాలను బైబిల్ నుండి బోధించారు. సత్ ప్రవర్తనతో మెదలాలని, ప్రేమ, శాంతి, దయ గుణాలను పెంపొందించుకొని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు. ఒకరినొకరు ప్రేమిస్తూ ఉన్న దాంట్లో ఇతరులకు సహాయం చేయాలన్నారు. అనంతరం బండ చొక్కాయ్య ప్రతేకంగా చేయారు చేయించిన భారీ కేక్ ను అతిథులు



చిలువేరు శ్రీనివాస్, తూముల వినయ్ కు కుమార్ మరియు చర్చి ఫాదర్ నెల్సన్ కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమం అనంతరం సంఘసభ్యులతో పాటు కులమతాలకు అతీతంగా హజరయిన అందరికీ ప్రేమవిందును ఏర్పాటు చేశారు. అందరికి బోజనంతో పాటు కేక్స్, స్వీట్స్ అందించారు. అతిథులతో పాటు. చర్చ్ కి సేవ చేస్తున్న వారికి ఫాదర్ నెల్సన్-సుధీన దంపతులు సన్మానం చేశారు. దాదాపు ఈ వేడుకలకు సంఘసభ్యులు 250 మంది హజరయినారు. ఈ వేడుకలకు వరంగల్ నుండి డిప్యూటి సూపరిండెంటెంట్ ఎలిజబెత్, పోలేపాక అరుణ్ కుమార్, తూముల రాజేశ్వరి, రక్షిత, బొడ్డు సుమన్, మొగిలి, బండ దేవయ్య, అనిల్, రమేష్, విల్ సన్. విక్కి, పౌలు, కోఠి, కిరణ్ తేజ్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్, ఆశీర్వాదం, అంజనేయులు, సుజాత, శైలజ, మనీషలు పాల్గొన్నారు.





# కమలాపూర్ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం

## - ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన జిల్లా వ్యవసాయ అధికారి.. మంత్రి పొన్నం ప్రభాకర్ కమలాపూర్ నూతన పాలక వర్గానికి చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్ గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఝాన్సీ రాణి చైర్మన్, ఐలయ్య వైస్ చైర్మన్ గా నియమయించబడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అనేక కార్యక్రమాలు చేపట్టింది.రైతులకు రైతు భరోసా పై కొండలు ,గుట్టలు ,ఫ్లాట్ లకు కాకుండా నిజమైన రైతులకు ఇవ్వాలని సబ్ కమిటీ వేసింది.నివేదిక రాగానే రైతు భరోసా ఇస్తాం.2 లక్షల రైతు రుణమాఫీ చేశాం.. రానివారికి కుటుంబ నిర్ధారణ జరుగుతుంది.2 లక్షల పైన ఉన్న వారికి పైన డబ్బులు కట్టితే 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుంది.సన్న వడ్ల కి 500 బోనస్ ఇస్తున్నాం.రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ అవుతున్నాయి.రైతులకు సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది కాళేశ్వరం కట్టిన తరువాతనే నీళ్లు పంటలు అన్న మాదిరిగా చేశారు. కాళేశ్వరం లేకున్నా రికార్డు స్థాయిలో ధాన్యం వస్తుంది. ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం




.ఎవరికైనా రాకపోతే మండల ఆఫీస్ లో పిర్యాదు చేయండి.ఈ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం.గురుకుల పాఠశాలలో 40 శాతం మెస్ ఛార్జీలు,కాస్మొటిక్ చార్జీలు పెంచాం.రైతులకు ఎక్కడ కరెంట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి.సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయి.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అన్ని అమలు చేస్తం.10 ఏళ్లలో బీజేపీ , ఇచ్చిన హామీలు ఎన్ని..ఎన్ని అమలు చేశారు.ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నాం.11 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్‌నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్,




తవుటం రవీందర్, బాలసాని రమేష్, అశోక్ రెడ్డి, వరంగల్ జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు నిధుల మంజూరు

## - నాలుగు మండలాల గాను తొమ్మిది అంగన్వాడి కేంద్రాలకు కోటి ఏనిమ్మిది లక్షలు మంజూరు
## - తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
## - కృతజ్ఞతలు తెలిపిన మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్ మండలల ప్రజలు, ప్రజా ప్రతినిధులు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** మంథని నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా 4 మండలాల గాను 9 అంగన్వాడి కేంద్రాలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోటి 8 లక్షలు మంజూరు చేయించారు. పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గం సంబంధించి మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్ మండలాల్లో 9 అంగన్వాడిలను గుర్తించి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష భవనాలను మంజూరు చేయడం జరిగింది. అందులో మంథని మండలంలోని బట్టుపల్లి గుంజపడుగు-2, సూరయ్య పల్లి-1,ముత్తారం మండలంలోని హరిపురం, లక్కారం గ్రామాలు,రామగిరి మండలంలోని సుందిళ్ల-1, నాగేపల్లి- 3 గ్రామాలు, కమాన్ పూర్ మండలంలోని ములకలపల్లి, గుండారం -2, గ్రామాలు మంజూరైన ప్రతి అంగన్వాడి కేంద్రానికి 12 లక్షల రూపాయలను ఎన్ఆర్ఈజీఎస్, 15 ఫైనాన్స్, ఇతర నిధులనుండి పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష 9 అంగన్వాడీలకు కలిపి కోటి 8 లక్షలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.మంథని, రామగిరి, ముత్తారం, కమాన్పూర్ మండలాల్లో మంజూరైన గ్రామాలు అంగన్వాడి కేంద్రాల భవనాలకు సంబంధించిన గ్రామాలలోనీ ప్రజలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిన విహెచ్ఆర్ ఫౌండేషన్

## - తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు పెద్దదిక్కైన వ్యాల్ల హరీష్ రెడ్డి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా 15 వేల రూపాయలను అందజేశారు.రామగుండం నియోజకవర్గ పరిధిలోని స్థానిక లింగాపూర్ గ్రామంలో, తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా, తమ జీవితాన్ని కష్టంగా వెళ్లదీస్తున్న ధర్మారవు శివాని, శిల్పాని, గ్రామస్తుల సహకారంతో, దాతల భరోసాతో చదువును కొనసాగిస్తూ, నర్సింగ్ విద్యను పూర్తి చేసి, వరంగల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఉద్యోగానికి ఎంపికయ్యారు .ఈ క్రమంలో వారి శిక్షణను పూర్తి చేసుకొని ఉద్యోగం లో చేరడానికి మూడు నెలల సమయం పడుతుంది, ఈ మూడు నెలల కాలం, ప్రైవేటు వసతి గృహంలో ఉంటూ తమ శిక్షణ కాలాన్ని పూర్తి చేయాల్సి ఉంటుందని దానికి అయ్యే ఖర్చు పెట్టుకునే పరిస్థితుల్లో తాము లేమని,కొంత ఆర్థిక సాయంని అందిస్తే శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరతామని, శివాని, శిల్పాని తెలిపారు ఇదే విషయమై సాయం కోసం స్థానికుడు నిమ్మరాజుల రవి వి హెచ్ ఆర్ ఫౌండేషన్ ని సంప్రదించారు, ఫౌండేషన్ ఫౌండర్ వాళ్ల హరీష్ రెడ్డి వెంటనే స్పందించి శివాని ,శిల్పాని లకు హాస్టల్ ఫీజ్ కు అవసరమైన మొత్తం 15000/- రూపాయలను ,అందించాలని ఫౌండేషన్ సభ్యులను ఆదేశించారు, వారి ఆదేశానుసారం సోమవారం హరీష్ రెడ్డి తల్లిదండ్రులు, వ్యాల్ల అనసూర్యారాంరెడ్డి ఆ మొత్తాన్ని వారికి అందించారు.ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ, వీ హెచ్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు,అలాగే స్థానికులు కాసర్ల మల్లేష్,గంగారపు వెంకటేష్, కాసర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# యువతిని మోసం చేసిన యువకునికి జైలు శిక్ష

**లక్షెట్టిపేట, నవంబర్ 25(క్రైమ్ న్యూస్):** యువతిని ప్రేమపేరుతో నమ్మించి శారీరకంగా వాడుకొని పెండ్లికి నిరాకరించి మోసం చేసిన వ్యక్తికి లక్షెట్టిపేట న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ రెండు సంవత్సరాల జైలు శిక్ష, 1500 రూపాయల జరిమాన విధించారని ఎస్సై సతీష్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర బోర్ ప్రాంతానికి చెందిన ఎట్టం అరుణ్ అనే నిందితుడు దౌడేపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళను ప్రేమిస్తున్నానని పేల్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి శారీరకంగా వాడుకొని పెళ్లికి నిరాకరించగా బాధితురాలు 01వ తేది నవంబర్ 2017 రోజున లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సమ్మయ్య కేసు నమోదు చేసుకొని నిందితున్ని కోర్టులో హాజరుపర్చుడం జరిగిందన్నారు. కోర్ట్ కానిస్టేబుల్ వేణు, లైసెనింగ్ అధికారి గులాం, దస్తగిరిలు సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ ఉల్లం సమక్షంలో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ విచారణ జరిపి నిందితునికి శిక్ష ఖరారు చేయడం జరిగిందని తెలిపారు.

# బాధిత కుటుంబాని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**జగిత్యాల, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన ఆరెల్లి విగ్నేష్ (19) ఇటీవలే ముత్తునూర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతిని తల్లి, తండ్రులకు మృతుని మరణం పై సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి పడిదం వెంకటేష్, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి. రియాజ్, రాజారాం పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం, నాయకులు అల్లంల శేఖర్ యాదవ్, గాదే భాస్కర్, గుండాటి రాజేశ్వర్ రెడ్డి, ఆరెల్లి బాపురాజు, సుంచు మల్లేశం, ఆరెల్లి మహేష్, న్యాతరి మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జిను త్వరగా పూర్తి చేయాలి

## - రెండుసార్లు బండి సంజయ్ ఎంపీగా గెలిచి కేంద్ర
## - మంత్రి అయినప్పటికీ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి కాలేదు
## - రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోనిఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జిను త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నానని రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుజూరాబాద్ కమలాపూర్ మధ్యన రోడ్ మార్గంలో ప్రయాణిస్తుండగా రైల్వే గేట్ వద్ద రైలు గేటు పడడంతో ఆగిన మంత్రి పొన్నం ఈ సందర్భంగా మాట్లాడారు. ఉప్పల్ రైల్ ఓవర్ బ్రిడ్జిని పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు ప్రతిపాదనలు పెట్టీ శంకుస్థాపన చేశానన్నారు. ఆ తరువాత ఎంపీగా వినోద్ కుమార్, తరువాత రెండు సార్లు ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కేంద్రమంత్రి అయ్యారని అయినా ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం మాత్రం ఇలాగే ఉందని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీ వెళ్తున్నానని అక్కడ సహచర ఎంపీలతో కలిసి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తానని పొన్నం ప్రభాకర్ అన్నారు. రైల్వే పార్ట్ వరకే నిర్మాణం చేయాల్సి ఉందని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఉప్పల్ ఆర్ఓబిని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

# వ్యాపారం

# ఆ రంగాల్లో పెట్టుబడితో లాభాల పంట..

## దీర్ఘకాలిక పెట్టుబడితో రాబడికి హామీ

ప్రపంచంలో టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. ముఖ్యంగా పెరిగిన టెక్నాలజీ కారణంగా కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానలు కూడా మారుతున్నాయి. ముఖ్యంగా కొత్త, అభివృద్ధి చెందుతున్న రంగాలలో పెట్టుబడి పెట్టడం లాభదాయకంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో మంచి రాబడినిచ్చే రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. కాబట్టి పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏయే రంగాల్లో పెట్టుబడితో అధిక రాబడి ఆర్జించవచ్చో? ఓ సారి తెలుసుకుందాం. ఆర్టిఫిషియల్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్నందున ఈ రంగం అభివృద్ధికి పెట్టే పెట్టుబడి రాబోయే సంవత్సరాల్లో గణనీయమైన రాబడిని అందిస్తుంది. 2024 ప్రైవేట్ పెన్షన్ బేరోమీటర్ నివేదికలో క్యాపిటల్ గ్రూప్ విశ్లేషకులు పేర్కొన్న అనేక ప్రాంతాలలో ఏఐ ఒకటిగా. కొలంబియా థ్రెడ్‌నీడిల్, క్యాపిటల్ గ్రూప్‌ల సహకారంతో రూపొందించిన నివేదికలో కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ప్రపంచ వాణిజ్య మార్పులు, వ్యవసాయంలో భవిష్యత్తు పెట్టుబడి ఎంపికలు ఉన్నాయి. రాబోయే సంవత్సరాల్లో ఏఐ అన్ని రంగాల్లో విస్తరిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.



తయారీ లేదా ఆరోగ్య సంరక్షణలో అయినా ఏఐ ప్రతిచోటా ప్రత్యేక ముద్రను వేస్తుందని వివరిస్తున్నారు. అమెజాన్ వంటి పెద్ద కంపెనీలు ఏఐ పవర్డ్ రోబోట్‌లను తయారు చేస్తున్నాయి. ఇవి పనిని చాలా వేగంగా, సులభంగా చేస్తాయి. ఏఐ వల్ల ఉద్యోగాల్లోనూ పెద్ద సంక్షోభం ఏర్పడుతుందనేది వేరే విషయం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, టాటా ఎల్క్సీ వంటి భారతదేశంలో ఏఐపై పని చేస్తున్నాయి.

ఆరోగ్య సంరక్షణ సేవల రంగం కూడా వేగంగా మారుతోంది. ఒక కొత్త సాంకేతికత సెల్ థెరపీ, దీనిలో కణాలు శరీరం వెలుపల మారుస్తారు. ముఖ్యంగా వ్యాధిని నయం చేయడానికి సెల్ థెరపీ కీలక పాత్ర పోషిస్తుంది. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల చికిత్సను సులభతరం చేసే జీన్ సైలెన్సింగ్ వంటి సాంకేతికతలపై పరిశోధనలు జరుగుతున్నాయి. పెద్ద పెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఈ దిశగా పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ కంపెనీలలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా మెరుగ్గా ఉంటుంది. కరోనా కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా వస్తువుల సరఫరా పెద్ద మార్పులు వచ్చాయి. ప్రస్తుతం కంపెనీలు చైనాకు దూరంగా ఇతర దేశాలలో వస్తువులను తయారు చేయడం ప్రారంభించాయి. ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా దేశాలు దీని వల్ల లబ్ధి పొందుతున్నాయి. ఈ విషయంలో మెక్సికో ముందంజలో ఉంది. ముఖ్యంగా మంచి మౌలిక సదుపాయాల కారణంగా చైనాకు చెందిన కొన్ని కంపెనీలు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాయి. అలాగే వ్యవసాయ రంగంలో కొత్త టెక్నాలజీల సాయంతో రైతులు మరింత దిగుబడి సాధిస్తున్నారు. ప్రెసిషన్ అగ్రికల్చర్ అనే సాంకేతికతలో పంటల ప్రతి అవసరాన్ని పొలాల్లో సెన్సార్‌లను అమర్చడం ద్వారా గుర్తించడం ద్వారా పంట దిగుబడిని 30 శాతం వరకు పెంచడానికి సహాయపడుతుంది. దీంతోపాటు కొత్తరకం విత్తనాలను అభివృద్ధి చేసే పనులు కూడా కొనసాగుతున్నాయి. బేయర్ లాంటి కంపెనీలు ఈ రంగంలో ముందుకు సాగుతున్నాయి. ఇలాంటి కంపెనీల్లో పెట్టుబడితో పెట్టుబడిదారులు అధిక లాభాలను పొందవచ్చు.

# ఈ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేస్తే కనకవర్షమే.. పెట్టుబడిదారులూ ఓ లుక్కేయండి..

దీర్ఘకాలంలో అధిక రాబడి పొందటానికి సమర్థవంతమైన, నమ్మకమైన పెట్టుబడి మార్గాలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. చాలామంది బ్యాంకుల్లోని ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలలో డబ్బులను పెట్టుబడి పెడతారు. నిర్ణీత కాలానికి వడ్డీతో పాటు అసలు తీసుకునే అవకాశం ఉంటుంది. వీటితో పాటు ఇటీవల మ్యూచువల్ ఫండ్స్ పై ప్రజలకు అవగాహన పెరిగింది. దీర్ఘకాలంలో అధిక రాబడి వచ్చే అవకాశం ఉండడమే దీనికి కారణం. అయితే వీటిలో పెట్టుబడి పెట్టే ముందు అనేక అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలి. మెరుగైన రాబడి ఇస్తున్న ఫండ్ ను ఎంపిక చేసుకోవాలి. అప్పుడు మీ పెట్టుబడికి తగిన రాబడిని అందు కోగలుగుతారు. అలాంటి వాటిలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ ఒకటి. దీని ద్వారా మీరు ఎలా సంపదను పెంచుకోవచ్చో తెలుసుకుందాం. స్థిరమైన పెరుగుదల.. ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ అలోకేటర్ ఫండ్ కొంతకాలంగా స్థిరమైన మెరుగుదలను కనబరుస్తోంది. దీర్ఘకాలంలో సంపద సృష్టించాలనుకునే వారికి చాలా మంచి ఎంపికగా మారింది. ఉదాహరణకు ఈ ఫండ్ లో 2003లో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, ఈ రోజు ఆ డబ్బు రూ.11.13 లక్షలు అవుతుంది. దీని ద్వారా దాదాపు 12.39 శాతం వార్షిక రాబడి అందుతోంది. ఈ ఫండ్ గతేడాది కూడా లాభాలలో నడిచింది. రూ. 10 వేల పెట్టుబడిని రూ.14,819 చేసింది. ఐదేళ్లలో అదే మొత్తం రూ.19,971కి పెరుగుతుంది. అంటే మీ పెట్టుబడిని దాదాపు రెట్టింపు చేస్తుంది. ఫండ్ కేటాయింపులు.. ఈ ఫండ్ ప్రధానంగా స్టాక్ మార్కెట్, బంగారం, ఆస్తిలో మీ డబ్బును పెట్టుబడి పెడుతుంది. ఈ మూడు మార్గాల ద్వారా మీ రాబడి గణనీయంగా పెరుగుతుంది. తద్వారా దీర్ఘకాలంలో రాబడికి దోహదపడుతుంది. ఈ ఫండ్ తన పెట్టుబడులలో 35 నుంచి వంద శాతం వరకూ రుణ రహిత ఎంపికలకు కేటాయిస్తుంది. పెట్టుబడిదారులు లాభాలను పెంచుకుంటూ పన్నులపై ఆదా చేయడానికి వీలు కల్పిస్తుంది. 2024 బడ్జెట్లో ప్రవేశపెట్టిన మార్పుల కారణంగా దీర్ఘకాలిక మూలధన లాభాలపై 12.5 శాతం ఫ్లాట్ రేటుతో పన్ను విధిస్తున్నారు. దీని నుంచి పెట్టుబడిదారులు కనీసం 24 నెలల పాటు ఫండ్‌లో పెట్టుబడి పెట్టాలి. వడ్డీపై కూడా రాబడి.. మరో విషయం ఏమిటంటే కొనుగోలు చేసిన, మరొక పథకం నుంచి మారిన యూనిట్లను రీడీమ్ చేసినా, అలాట్‌మెంట్ చేసిన ఒక సంవత్సరంలోపు స్విచ్ చేసినా ఎటువంటి రుసుము లేకుండా 30 శాతం యూనిట్లను



విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ ఫీచర్ కారణంగా చాలా ఫ్లెక్సిబిలిటీ లభిస్తుంది. పెట్టుబడిదారులు అత్యవసర పరిస్థితుల్లో ఛార్జీలు లేకుండా తమ పెట్టుబడిలో కొంత భాగాన్ని యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది. ప్రధానంగా సమ్మేళనం వడ్డీ అనేది మునుపటి కాలాల నుంచి ప్రధాన, సేకరించిన వడ్డీ రెండింటిపై లెక్కిస్తారు. అంటే వడ్డీ అదనపు వడ్డీని సృష్టించడం మొదలు పెడుతుంది దీని వల్ల మీ పెట్టుబడి విపరీతంగా పెరిగే అవకాశం కలుగుతుంది. ఎంపికే కీలకం.. మార్కెట్లో వివిధ రకాల పెట్టుబడి మార్గాలు, అవకాశాలు ఉంటాయి. వాటిలో మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ కు అనుగుణంగా ఉండే వాటిని ఎంపిక చేసుకోవడం చాలా అవసరం. అదే మీ విజయానికి పునాది అని చెప్పవచ్చు. బలమైన రాబడిని అందించే ట్రాక్ రికార్డ్ ఉన్న మ్యూచువల్ ఫండ్‌లను అన్వేషించడం చాలా కీలకం.

## ఎరుపు రంగు కారు నంబర్ ప్లేట్ ఎవరు వినియోగిస్తారో తెలుసా? మీకు తెలియని ఎన్నో ఆసక్తికర విషయాలు




కారు ఉంటే దానికి నంబర్ ప్లేట్ తప్పక ఉంటుంది. 'మోటార్ వెహికల్ యాక్ట్ 1988' ప్రకారం ప్రతి వాహనం నంబర్ ప్లేట్‌పై స్థానిక కార్యాలయం జారీ చేసిన వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటుంది. కానీ ఈ నంబర్ ప్లేట్లన్నీ ఒకే రంగులో కాకుండా విభిన్న రంగులతో ఉంటాయి. ఒకటి నలుపు, మరొకటి పసుపు. అధికంగా కారులకు తెలుపు లేదా పసుపు రంగు ప్లేట్లు వాడతారని చాలా మందికి తెలుసు. అయితే మిగిలిన రంగుల అర్థం ఏమిటో తెలుసా? బ్లాక్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ రకమైన బ్లాక్ కలర్ బోర్డ్‌లో వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ పసుపు రంగులో ఉంటుంది. నలుపురంగు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను వ్యాపారం కోసం ఉపయోగిస్తారు. వీరు అద్దె కారును కొనుగోలు చేస్తే, అది నల్ల నంబర్ ప్లేట్‌తో వస్తుంది. ఈ ప్లేట్ సాధారణంగా లగ్జరీ హోటళ్లలో ఉపయోగిస్తుంటారు. అయితే బ్లాక్ నంబర్ ప్లేట్ ఉన్న వాహనాన్ని నడపడానికి డ్రైవర్ కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాల్సిన అవసరం లేదు. బ్లూ నంబర్ ప్లేట్లు.. విదేశీ దౌత్యవేత్తలను రవాణా చేయడానికి నీలం నంబర్ ప్లేట్‌లతో కూడిన వాహనాలు ఉపయోగిస్తారు. వాటిపై వివిధ రకాల కోడ్‌లు ఉంటాయి. ఈ కోడ్‌లు.. ఐక్యరాజ్యసమితి కోసం కాన్సులర్ కార్ప్స్ కోసం డిప్లొమాటిక్ కార్ప్స్ కోసం అని ఉంటాయి.రెడ్ నంబర్ ప్లేట్.. కార్యాలయం నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ నంబర్ వచ్చేంత వరకు మన దేశంలో జారీ చేసే తాత్కాలిక నంబర్ ప్లేటు ఇది. ఆ సంఖ్య సాధారణంగా రెడ్ కలర్ నంబర్ ప్లేట్ బోర్డుపై ఇస్తారు. కానీ ఇలాంటి తాత్కాలిక నంబర్లకు ఒక నెల మాత్రమే చెల్లుబాటు ఉంటుంది. అయితే ప్రతి రాష్ట్రానికి తాత్కాలిక నమోదుకు సంబంధించి దాని స్వంత నియమాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో ఎరుపు నంబర్ ప్లేట్లు ఉన్న కార్లను రోడ్డుపైకి అనుమతించరు. గ్రీన్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ పూర్తిగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగిస్తారు. ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, ఈ-రిక్షాలు, బస్సులకు ఈ రంగు నంబర్ ప్లేట్‌లతో ఉంటాయి. దానిపై తెల్ల అక్షరాలతో కారు నంబర్ రాసి ఉంటుంది. పసుపు నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ అందరికీ సుపరిచితమే. ఈ రంగు నంబర్ ప్లేట్లు వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే వాహనాలపై ఉంటాయి. టాక్సీలు, ప్రైవేట్ క్యాబ్‌లు, ట్రక్కులు, బస్సులలో పసుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. కమర్షియల్ పర్మిట్ కలిగిన వాహనాలకు పసుపు రంగులో నంబర్ ప్లేట్ ఉంటుంది. వైట్ కలర్ నంబర్ ప్లేట్.. ఈ నంబర్ ప్లేట్ మనదేశంలో సర్వసాధారణం. వీటిపై నల్ల అక్షరాలతో వాహనం నంబర్ రాసి ఉంది. ఇటువంటి వాహనాలను వ్యక్తిగత అవసరాలకు మాత్రమే ఉపయోగిస్తారు. సాధారణంగా కారు కొనుగోలు చేసిన వారందరికీ ఈ బోర్డు వస్తుంది. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు.. పైకి బాణం ఉన్న నంబర్ ప్లేట్లు రక్షణ సిబ్బంది, రక్షణ మంత్రిత్వ శాఖకు చెందినవి. వీటితో సంబంధం ఉన్న వ్యక్తులు మాత్రమే ఈ ప్రత్యేక నంబర్ ప్లేట్‌ని ఉపయోగించడానికి అనుమతిస్తారు. అశోక స్థంభం ఉన్న రెడ్ నంబర్ ప్లేట్లు.. ఈ రకమైన నంబర్ ప్లేట్‌లను సామాన్య ప్రజలు, మంత్రులు, అధికారులు ఉపయోగించడానికి వీలులేదు. భారత రాష్ట్రపతి,ప్రతి రాష్ట్ర గవర్నర్ కార్లకు మాత్రమే ఎరుపు రంగు నంబర్ ప్లేట్లు ఉంటాయి. తమ వాహనాలపై భారతీయ చిహ్నం అశోక స్తంభాన్ని ప్రదర్శించడం దీని ప్రత్యేకత.

## బైక్ ధరతో కారు కొనేయొచ్చు.. అది కూడా ఎలక్ట్రిక్, ఎంతంటే




కారు కొనుక్కోవాలని ప్రతీ ఒక్కరి కోరిక. మధ్య తరగతి ప్రజలు కూడా ఇటీవల కార్లను వినియోగిస్తున్నారు. బ్యాంకులు రుణాలు ఇస్తుండడం, సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్ కూడా పెరగడంతో చాలా మంది కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అయితే ఇప్పటికీ చాలా మంది ధర, మెయింటెనెన్స్‌కు భయపడి కారు కొనుగోలు చేయడానికి వెనుకడుగు వేస్తుంటారు. అయితే ఒక హై ఎండ్ బైక్ ధరలో కారు వస్తే ఎలా ఉంటుంది. అది కూడా ఒక ఎలక్ట్రిక్. దీనిని నిజం చూసి చూపించింది ఇండోర్ రాష్ట్రానికి చెందిన వింగ్స్ ఈవీ అనే భారీ ఆటోమొబైల్ కంపెనీ. కేవలం రూ. 2 లక్షలకే ఒక బుల్లి ఎలక్ట్రిక్ కారును పరిచయం చేసింది. రాబిన్ ఈవీ పేరుతో తీసుకొస్తున్న ఈ కారును జీరో పొల్యూషన్‌తో పాటు తక్కువ ధరలో తీసుకురావడం విశేషం. ఒక పెద్ద సైజ్ బైక్‌ను పోలి ఉన్న ఈ కారు ప్రీ బుకింగ్స్ మొదలయ్యాయి. రూ. 5 వేలు ముందస్తుగా చెల్లించి కారును బుక్ చేసుకోవచ్చు. తొలి ఏడాదిలో 3 వేల యూనిట్స్ ని విక్రయించాలన్న లక్ష్యంతో కంపెనీ ఉంది. బెంగళూరులో ఇప్పటికే 300కిపైగా టెస్ట్ డ్రైవ్‌లను నిర్వహించారు. తొలికారును 2025లో లాంచ్ చేయనున్నారు. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో తొలుత వీటిని అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ధర తక్కువ అని ఫీచర్ల విషయంలో ఎలాంటి రాజీ పడాల్సిన పనిలేదు. ఈ కారు బేస్ వేరియంట్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 65 కి.మీ రేంజ్ ఇస్తుంది. టాప్ వేరియంట్ విషయానికొస్తే సింగిల్ ఛార్జ్‌తో ఏకంగా 90 కి.మీలు దూసుకెళ్లొచ్చు. రోజూ ఆఫీసుతో పాటు ఇతర పనులకు వెళ్లే వారికి ఈ కార్ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. పార్కింగ్ విషయంలో కూడా టెన్షన్ ఉండదు. ఈ కారు పొడవు.. ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ అంత ఉంటుంది. కారు ఇద్దరూ కంఫర్ట్‌గా కూర్చోవచ్చు. వెనకాల అయితే మరో చిన్న పిల్లాడు కూర్చునే అవకాశం ఉంటుంది. ఈ కారు ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది ఎలాంటి గేర్లు ఉండవు. భద్రత విషయంలో కూడా ఈ కారు ప్రాధాన్యత ఇచ్చింది. సీట్ బెల్ట్, ఆడియో అలర్ట్స్, సేఫ్టీ వాయిలేషన్ అలర్ట్ వంటి అధునాతన ఫీచర్లను అందించారు. ఇక ఈ కారును మొత్తం మూడు వేరియంట్స్‌లో తీసుకొస్తున్నారు. ఈ కారు బేస్ వేరియంట్ రాబిన్ ఈవీ 'ఈ' వేరియంట్ ధర రూ. 1,99,000గా ఉండనుంది. ఇందులో ఏసీ ఉండదు. ఇక మరో వేరియంట్ 'ఎస్' ధర రూ. 2,49,000గా ఉండనుంది. ఇందులో కేవలం బ్లోయర్ మాత్రమే ఉంటుంది. ఇక టాప్ వేరియంట్ 'ఎక్స్' ధరను రూ. 2,99,000గా నిర్ణయించారు. ఇందులో ఏసీతో పాటు మరికొన్ని ఫీచర్స్ అందించనున్నారు.

## వాళ్ల జీతాల్లో కోత.. గుడ్ గవర్నెన్స్‌లో భాగంగా పేటీఎం కీలక నిర్ణయం..




ఫిన్‌టెక్ కంపెనీ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. ఇందుకోసం ఇటీవల పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో ఇటీవల వార్షిక సర్వసభ్య సమావేశం కి ముందు కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. ఇందులో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు (గౌరవ వేతనం లేదా జీతం) తగ్గించాలని కంపెనీ ప్రతిపాదించింది. స్టాక్ మార్కెట్‌కు అందించిన సమాచారంలో, మాతృ సంస్థ 97 కమ్యూనికేషన్స్, దాని బోర్డు డైరెక్టర్ల జీతాన్ని సవరించే పనిలో ఉన్నట్లు తెలిపింది. కంపెనీ12 సెప్టెంబర్ 2024న జరగనుంది. దీనికి ముందు కంపెనీ బోర్డు ఈ ప్రతిపాదనపై చర్చించాలని నిర్ణయించింది. సుపరిపాలనకు కట్టుబడిన పేటీఎం.. ఆర్థిక క్రమశిక్షణ, సుపరిపాలనకు కట్టుబడి ఉందని తెలిపారు. అందువల్ల, బోర్డు సభ్యుల జీతం కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేస్తోంది. దీనిపై సమయంలో వాటాదారుల అనుమతి కూడా తీసుకుంటుంది. సవరించిన జీతాన్ని, ప్రతి నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ల వార్షిక చెల్లింపులు గరిష్టంగా రూ. 48 లక్షలుగా ఉంటుందని కంపెనీ ప్రతిపాదించింది. ఇందులో రూ.20 లక్షల ఫిక్స్‌డ్ కాంపోనెంట్ ఉంటుంది. కొత్తగా సవరించిన జీతం ఏప్రిల్ 1, 2024 నుంచి అమలులోకి వస్తుంది. మార్కెట్‌లోని ఇతర కంపెనీలను పరిశీలించిన తర్వాతే కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మార్కెట్‌లోని ఇతర సారూప్య రంగాలకు చెందిన కంపెనీల వేతన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుని కొత్త జీతాల నిర్మాణం తయారు చేసినట్లు కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్ అశిత్ రంజిత్ లీలానీ వార్షిక వేతనం రూ.1.65 కోట్లు, గోపాల్ సముద్రం శ్రీనివాసరాఘవన్ సుందరరాజన్ వార్షిక వేతనం రూ.2.07 కోట్లుగా ఉంది.

## ఇలా చేస్తే మీ క్రెడిట్ స్కోర్‌ను పరుగులు పెడుతుంది.. చిన్న చిట్కాలే కానీ రిజల్ట్ పక్కా..




జీవితంతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని, ఆర్థికంగా విజయం సాధించాలని ప్రతి ఒక్కరూ కోరుకొంటారు. అందుకోసం చాలా రకాలుగా శ్రమిస్తారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అనేక ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో బలమైన క్రెడిట్ స్కోర్‌ను నిర్మించుకోవడం కూడా ఒకటి. ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తులో మెరుగైన ఆర్థిక అవకాశాలను పొందేందుకు అది చాలా అవసరం. మెరుగైన క్రెడిట్ స్కోర్ కారణంగా అనుకూలమైన రుణ నిబంధనలు, తక్కువ వడ్డీ రేట్లు తదితర ప్రయోజనాలు కలుగుతాయి. అయితే క్రెడిట్ స్కోర్‌ను ఎలా పెంచుకోవాలో చాలామందికి తెలియదు. ముఖ్యంగా యువతకు ఈ విషయంపై అవగాహన ఉండదు. ఈ ఐదు చిట్కాలను పాటించి క్రెడిట్ స్కోర్ ను మెరుగుపర్చుకోవచ్చు. చిన్న రుణాలు.. క్రెడిట్ స్కోర్ పెంచుకోవడానికి చిన్న టికెట్ రుణాలు చాలా ఉపయోగపడతాయి. వాటిని తీసుకోవడాన్ని ప్రారంభించాలి. చిన్న టికెట్ రుణాలు అంటే చెల్లించడానికి చాలా సులభంగా ఉండే చిన్న రుణాలు. వీటిని తీసుకున్న తర్వాత ప్రతినెలా వాయిదాలు సక్రమంగా చెల్లించాలి. చిన్న రుణాలే కాబట్టి ఆర్థిక భారం ఉండదు. వీటి వాయిదాలను విజయవంతంగా చెల్లిస్తున్నప్పుడు మీ క్రెడిట్ స్కోర్ పెరుగుతూ ఉంటుంది. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు.. సకాలంలో క్రెడిట్ చెల్లింపులు చేయడ వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. కాబట్టి ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు చెల్లింపు కోసం సముచితంగా లేరని భావిస్తే, రుణంగా పరిగణించండి. దీనికి తక్కువ వడ్డీతో పాటు సులభ వాయిదాలు ఉంటాయి. మీరు సక్రమంగా క్రెడిట్ చెల్లింపులు చేయకపోతే ఆ ప్రభావం క్రెడిట్ స్కోర్ పై పడుతుంది. అది తగ్గిపోయే ప్రమాదం కూడా ఉంది. క్రెడిట్ కార్డులు.. చాలా మంది ఎక్కువ కార్డులను తీసుకుంటారు. దీనివల్ల నెలవారీ చెల్లింపులను ట్రాక్ చేయడం కష్టంగా మారుతుంది. ఒక్కోసారి మర్చిపోయే అవకాశం కూడా ఉంటుంది. ఆర్థికంగా భారంగా కూడా మారవచ్చు. మీరు ఇలాంటి పరిస్థితిలో ఉంటే అన్ని చెల్లింపులను మూసివేయడానికి వ్యక్తిగత రుణంగా మార్చుకోవచ్చు. ఈ విధంగా మీరు బిల్డింగ్ క్రెడిట్‌ను మరింత సులభతరం చేసే ఒక చెల్లింపును ఎంపిక చేసుకోవచ్చు. క్రెడిట్ నివేదిక. మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా అర్థం చేసుకోవాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి. మీరు ఆర్థికంగా ఎంత బాధ్యతగా ఉంటున్నారో క్రెడిట్ స్కోర్ తెలియజేస్తుంది. దాన్ని మరింతపెంచుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను క్రమం తప్పకుండా సమీక్షించాలి. పెట్టుబడులు.. జీవితంతో ముందుకు వెళ్లడానికి రుణాలు తీసుకోవడం కూడా చాలా అవసరం. అయితే వాటిని ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలుసుకోవాలి. వ్యాపారం తదితర వాటిలో పెట్టుబడి పెట్టడం వల్ల మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవచ్చు. క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే మీకు తక్కువ వడ్డీకే రుణాలు లభిస్తాయి. మీ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడానికి, మీ జీవనశైలిని పెంచుకోవడానికి రుణాలను ఉపయోగించండి.



# చందన

# నృత్య తపస్వి



ఆమె ప్రయాణం నాట్యం. ఆమె ప్రయత్నం నాట్యకళకు జీవం పోయడం. నాలుగేళ్ల వయసు నుంచి కూచిపూడిని జీవనాడిగా చేసుకుని., 69 ఏళ్ల వయసులోనూ కళను వీడలేదు హైదరాబాద్ వాసి మద్దాలి ఉషాగాయత్రి. సుదీర్ఘ నృత్య ప్రయాణంలో భారత్‌తోపాటు దేశ విదేశాల్లో ఎన్నో నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.వందల మంది ఔత్సాహికులు కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా 200కు పైగా నృత్యాంశాలకు సోలోగా కొరియోగ్రఫీ చేశారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలికి బ్యాలే చేసి, కేంద్ర ప్రభుత్వ అవార్డులు పొందారు. ఇటీవల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డును అందుకున్న డా. ఉషా గాయత్రి నృత్య ప్రయాణం తెలుసుకుంటే ఈ కళాసేవ ఒక తపస్సులా అనిపించకమానదు. “కూచిపూడి నృత్యానికి సంబంధించిన సాహిత్యం, రచనలు చాలా తక్కువగా ఉన్నాయి. దీనికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని పుస్తకాలుగా తీసుకురావాలనేది నా చిరకాల స్వప్నం. దానిని నిజం చేయాలనే ప్రయత్నంలో ఉన్నాను” అని తనను తాను పరిచయం చేసుకున్న తపస్వి ఉషాగాయత్రి తన నృత్య జీవన గమ్యాన్ని ఇలా మనముందుంచారు. “నాలుగేళ్ల వయసులో ఉదయ్ శంకర్ శిష్యుడైన దయాల్ శరణ్ వద్ద నాట్యాభ్యాసం మొదలుపెట్టాను. ఇక్కడే కథక్, ఒడిస్సీ, సంగీతం కూడా నేర్చుకున్నాను. ఆ తర్వాత ప్రఖ్యాత గురువు వేదాంతం జగన్నాథ శర్మ వద్ద కూచిపూడి, పద్మశ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మ, పద్మభూషణ్ డా.వెంపటి చినసత్యం, వేదాంతం ప్రహ్లాద శర్మ వద్ద యక్షగానాలు, ప్రఖ్యాత కళాక్షేత్ర గురువు కమలారాణి వద్ద నట్టువాంగం, పద్మశ్రీ డా.నటరాజ రామకృష్ణ వద్ద పదములు నేర్చుకున్నాను. 1988లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ. పూర్తయ్యింది. అంతేకాకుండా ‘తెలుగు సాహిత్యంలో సత్యభామ పాత్ర వృద్ధి, వికాసం, నాట్యంలో అవతరణ‘ అనే అంశం మీద పరిశోధన చేసి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పొందాను. రాజీవ్‌గాంధీ విశ్వవిద్యాలయంలోని నృత్య విభాగంలోనూ పనిచేశాను. ఆ తర్వాత దాదాపు పాతిక సంవత్సరాలు పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఉద్యోగం చేశాను. నాట్యానికే అంకితం అవ్వాలనే తపనతో ఉద్యోగానికి వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకున్నాను. ‘నృత్యకిన్నెర‘ పేరుతో ఏర్పాటు చేసిన సంస్థ ఆధ్వర్యంలో వందల మందికి శిక్షణనిస్తూ వచ్చాను. ఇందులో 50 మంది శిష్యులు నృత్యంలో డిప్లొమా సర్టిఫికెట్లు పొందారు. 10 మంది చిన్నారులు భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీసీఆర్‌టీ స్కాలర్‌షిప్ పొందారు. నా శిష్యులు దేశవిదేశాల్లో స్థిరపడటమే కాకుండా నృత్యంలో పీహెచ్‌డీ, ఎం.ఏ. పట్టాలు పొంది గురువులు, నర్తకులుగా అభివృద్ధి చెందారని చెప్పుకోవడం ఎంతో సంతోషంగా అనిపిస్తుంది. పాదం కదపని వేదిక లేదు సంగీత నాటక అకాడమీ, సౌత్ జోన్ కల్చరల్ సెంటర్, టీటీడీ, రాష్ట్ర సాంస్కృతిక శాఖల ఆధ్వర్యంలో ఎన్నో వందల ప్రదర్శనలు. దేశంలోని న్యూఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనే కాకుండా విదేశాల్లోనూ ప్రదర్శనలు ఇచ్చాను. భారత స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో 1997లో మారిషస్‌లో ఇచ్చిన ప్రదర్శనకుగాను ఆనాటి ప్రెసిడెంట్ సత్కరించడం ఒక గొప్ప జ్ఞాపకం. ప్రదర్శనల కోసం శిష్యులతోపాటు యూకే, యూరోప్‌లలో పర్యటించాను.

ఎంతో ప్రోత్సాహం..

ఈ నృత్య ప్రయాణంలో నా జీవిత భాగస్వామి మద్దాళి రఘురామ్ ప్రోత్సాహం ఎనలేనిది. ఎన్నో పురస్కారాలు, సత్కారాలు అందుకున్నాను. వాటిలో .. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 2001లో అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ అవార్డు ‘హంస పురస్కారాన్ని’, 2004లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి ప్రతిభా పురస్కారం, యూరప్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ నర్తకిగా, న్యూయార్క్‌లో ఉత్తమ నాట్యగురువుగా, సిలికాన్ ఆంధ్ర అంతర్జాతీయ కూచిపూడి కన్వెన్షన్ లో ఆనాటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, మారిషస్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నృత్యరత్న బిరుదుతోపాటు, ఉత్తమ నర్తకి–నాట్యగురు అవార్డులను పొందాను. 1984లో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (న్యూ ఢిల్లీ) ఆధ్వర్యంలో ఉత్తమ కళాకారిణిగానూ, భారత్‌తో పాటు విదేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ కూచిపూడి నృత్యోత్సవాలకు న్యాయనిర్ణేతగా సేవలందించాను. ఈ నెల 6న రాష్ట్రపతి చేతుల మీదుగా కేంద్ర సంగీత నాటక పురస్కారాన్ని వీల్‌చెయిర్‌లో ఉండే అందుకున్నా ను. నా శ్వాస ఉన్నంతవరకు కళాసేవలో తరించాలని, కళలో ఔత్సాహికులను నిష్ణాతులను చేయాలన్నదే నా తపన’ అంటూ ఉషాగాయత్రి తన సుదీర్ఘ నృత్య ప్రయాణాన్ని ఎంతో ఆనందంగా మన ముందు ఆవిష్కరించారు.



# విజయ విభావరి

బెంగళూరుకు చెందిన విభా హరీష్‌ది చింతల్లేని కుటుంబం. 16 ఏండ్ల వయసులో ఆమెకు పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోమ్ (పీసీఓఎస్) సమస్య ఉన్నట్టు గ్రహించారు. చాలా సామాన్యమైనదిగా కనిపించే ఈ హార్మోన్ సమస్య నిజానికి ఎంతో చిరాకు కలిగిస్తుంది. రుతుక్రమంలో మార్పుల నుంచి, సంతానలేమి వరకు ఎన్నో ఇబ్బందులకు దారితీస్తుంది. విభా తల్లి ఒక వైద్యురాలు కావడంతో, ఈ సమస్యకు శాశ్వతమైన చికిత్స ఉండదనీ.. ఆహారపు అలవాట్ల ద్వారా చాలావరకు అదుపులో ఉంచుకోవచ్చనీ గ్రహించారు. ఆ దిశగా అధ్యయనం చేస్తూ అసలు సమతుల ఆహారాన్ని తనే ఎందుకు మార్కెట్ చేయకూడదని అనుకున్నారు. అలా మొదలైందే కాస్మిక్స్. హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ నుంచి జుత్తు రాలడం వరకు చాలా సమస్యలను నియంత్రించే దిశగా పోషకాహారాన్ని అందిస్తున్నారు ఆమె. అనతి కాలంలోనే కాస్మిక్స్ వంద కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. విభా తన వ్యాపార దక్షతతో పెట్టుబడుల రియాలిటీ షో%శా% షార్క్ ట్యాంక్ న్యాయనిర్ణేతల మనసును కూడా గెలుచుకుంది. కోటి రూపాయల పెట్టుబడిని అందుకుంది. దక్షిణాది నుంచి ముంబయికి చేరుకుని, అక్కడివారిని ఒప్పించడం కష్టమైనా అసాధ్యంగా తోచలేదు అంటారు విభా. ప్రతిభకు ప్రాంతీయ పరిమితులు ఉండవు కదా!

# సంతోషానికి ఆహారానికి లింక్



## మీరెప్పుడూ సంతోషంగా ఉండాలంటే ఈ సూపర్ ఫుడ్స్ తినండి!!

జీవితంలో ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే ప్రస్తుత మానవుల జీవనశైలి పని విధానం వారిని సంతోషంగా ఉండనివ్వటం లేదు. విపరీతమైన పని ఒత్తిడి వల్ల శరీరంలో సంతోషాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తి తగ్గిపోతుంది. మనం సంతోషంగా ఉండడం లేదా విషాదంగా ఉండడం అనేది మన శరీరంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ల మీద ఆధారపడి ఉంటుంది. సంతోషానికి ఆహారానికి లింక్ ఉంటుంది. మనకు సంతోషాన్ని కలిగించే హార్మోన్లు కొన్ని రకాల ఆహారపదార్థాలను తిన్నప్పుడు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయని చెబుతున్నారు. సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచే కొన్ని రకాల ఆహార పదార్థాలు సంతోషానికి కారణమవుతాయని, వాటిని మనం ఆహారంలో తీసుకోవడం వల్ల మనం సంతోషంగా జీవించగలుగుతాం అని చెబుతున్నారు. పిఠాపురంను చుట్టుముట్టిన జగన్ సైన్యం ఇక అటువంటి ఆహారాలలో ముఖ్యమైనది బచ్చలి కూర. ప్రతిరోజు మీ ఆహారంలో బచ్చలి కూరను తీసుకుంటే సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని పెంచడంలో, మిమ్మల్ని సంతోషంగా ఉంచడంలో సహాయపడే పోషకాలను కలిగి ఉంటుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల కూడా ఒత్తిడి, ఆందోళన క్రమంగా తగ్గుతుంది. ఇది మన శరీరంలోని సంతోషకరమైన హార్మోన్ల స్రావాన్ని గణనీయంగా పెంచుతుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే సాల్మన్ ఫిష్ కూడా మన సంతోషాన్ని పెంచే హార్మోన్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. ఇది మెదడు పనితీరును పెంచడంతోపాటు, మానసిక స్థితిని మెరుగుపరిచి మనం సంతోషంగా ఉండేలా చేస్తుంది. బ్లూ బెర్రీస్ తీసుకోవడం వల్ల కూడా మనసు ఉల్లాసంగా ఉంటుంది. ద్రాక్ష పండ్లను తినడం వల్ల మీరు ఒత్తిడికి గురికాకుండా ఉంటారు. ఇక అదే విధంగా అవకాడో ను మూడు బూస్టింగ్ ఫుడ్ అంటారు. విటమిన్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉండే అవకాడో మన శరీరంలో సంతోషకరమైన హార్మోన్ల ఉత్పత్తికి ఎంతగానో సహాయపడుతుంది. కాబట్టి సంతోషంగా ఉండాలి అనుకునేవారు ఈ ఆహారాలను తినడం అసలు మర్చిపోవద్దు.

## వివో మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో టీ3 5జీ ఫోన్‌ను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. గతేడాది ఏప్రిల్ లో ఆవిష్కరించిన వివో టీ2 5జీ ఫోన్ కొనసాగింపుగా మిడ్ రేంజ్ ఫోన్ వివో టీ3 5జీ (%ఎఱజశీ ు3 5+%) ఫోన్ ను ఆవిష్కరించింది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ చిప్ సెట్, 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, అమోలెడ్ డిస్ ప్లే, డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. రెండు ర్యామ్ స్టోరేజీ వేరియంట్లు, రెండు రంగుల్లో వివో టీ3 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ నెలాఖరు నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. వివో టీ3 5జీ ఫోన్ రెండు రంగులు కాస్మిక్ బ్లూ, క్రిస్టల్ ఫ్లేక్ కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు లభిస్తుంది.

# మీలో ఈ లక్షణాలుంటే అస్సలు నిర్లక్ష్యం చేయకండి..



## వెంటనే థైరాయిడ్ పరీక్షలు చేయించుకోండి..

వృద్ధాప్యానికి చేరువవుతున్నా కొద్ది కొందరిలో థైరాయిడ్ హార్మోన్ మోతాదుల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లెవల్స్ తగ్గడమే ఎక్కువగా జరుగుతుంది. థైరాయిడ్ లెవల్స్ తగ్గడాన్నే హైపో థైరాయిడిజమ్ అంటారు. పరీక్షలు చేయించుకోకపోతే ఈ హైపో థైరాయిడిజమ్ ఉన్నట్టు కూడా తెలియదు. లక్షణాలు స్పష్టంగా లేకపోవటం, ఇతరత్రా జబ్బుల లక్షణాల మాదిరిగా కనిపించటమే అందుకు ప్రధాన కారణం. అయితే, థైరాయిడ్ హార్మోన్ తగినంతగా లేకపోతే అవయవాల పనితీరు నెమ్మదిస్తుంది. జ్ఞాపకశక్తి, విషయ గ్రహణ సామర్థ్యం కూడా తగ్గిపోవచ్చు. అధిక బరువు, మగత, పొడి చర్మం, మలబద్ధకం లాంటి సమస్యలు తలెత్తుతాయి. వీటిని చాలావరకు వృద్ధాప్య సంబంధ మార్పులుగా భావిస్తుంటారు. కానీ వీటిని ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వృద్ధాప్యంలో వచ్చే హైపో థైరాయిడిజం లక్షణాల గురించి అవగాహన పెంచుకుని, అనుమానం వస్తే తక్షణమే పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.

హైపోథైరాయిడిజం లక్షణాలు కొలెస్ట్రాల్ పెరగటం

చాలా సందర్భాల్లో వృద్ధుల్లో ఇదొక్కటే హైపో థైరాయిడిజమ్ లక్షణం కావొచ్చు. ఎందుకంటే థైరాయిడ్ హార్మోన్లు పడిపోయినప్పుడు శరీరం కొలెస్ట్రాల్‌ను విడగొట్టలేదు. చెడ్డ కొలెస్ట్రాల్‌ను తొలగించలేదు. దాంతో రక్తంలో కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి.

గుండె బలహీనం..

హైపో థైరాయిడిజమ్ వల్ల రక్తం పరిమాణం తగ్గుతుంది. గుండె కండర సంకోచాలు బలహీనమవుతాయి. గుండె వేగం నెమ్మదిస్తుంది. ఇవన్నీ గుండె వైఫల్యానికి దారితీసేవే. గుండె పంపింగ్ సామర్థ్యం తగ్గితే నిస్సత్తువ ఆవహిస్తుంది. నెమ్మదిగా నడుస్తుంటారు. సమస్య మరింత తీవ్రమైతే ఊపిరితిత్తుల్లో, కాళ్లలో నీరు చేరుతుంది. ఇది ఆయాసం, కాళ్ల వాపులకు దారితీస్తుంది.

మలబద్ధకం..

థైరాయిడ్ హార్మోన్లు తగ్గితే పేగుల కదలికలు నెమ్మదిస్తాయి. దాంతో తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. జీర్ణమైన ఆహారం విసర్జితమవడం కూడా ఆలస్యంగానే జరుగుతుంది. ఫలితంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది.

ఒంట్లో నొప్పులు..

కొంతమందిలో ఒళ్లు నొప్పులు ఒక్కటే థైరాయిడ్ సమస్యకు సంకేతం కావొచ్చు. హైపో థైరాయిడిజమ్‌లో జీవక్రియల వేగం తగ్గుతుంది. దాంతో ఒంట్లో నీరు ఎక్కువవుతుంది. ఇది కీళ్లు, కండరాల నొప్పులకు దారితీస్తుంది. ముఖ్యంగా కాళ్లలోని పెద్ద కండరాల నొప్పులు తలెత్తుతుంటాయి.

మానసిక సమస్యలు..

తక్కువ వయసులో థైరాయిడ్ పనితీరు తగ్గిన వారిలో డిప్రెషన్ ఉండటం ఎక్కువగా చూస్తుంటాం. ఇది వృద్ధుల్లోనూ తక్కువేమీ కాదు. హైపో థైరాయిడిజం వృద్ధాప్యంలో కుంగుబాటుకు గురిచేస్తుంది.

మతిమరుపు..

ఏదీ ఎక్కువసేపు జ్ఞాపకం ఉండకపోవడం, ఏకాగ్రత కుదరకపోవటం, నిర్ణయాలు సరిగా తీసుకోలేకపోవడం లాంటివి కూడా హైపో థైరాయిడిజమ్ లక్షణాలు. ఎందుకంటే మెదడు పనితీరు, విషయ అవగాహనలో థైరాయిడ్ హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి.

# చర్మ సంరక్షణలో గుమ్మడికాయను ఇలా ఉపయోగించండి



## డౌటేలేదు మీ చర్మం మెరిసిపోతుంది.

గుమ్మడికాయ చాలా గుణాలను కలిగి ఉన్న కూరగాయ, కానీ చాలా తక్కువగా ఇష్టపడతారు. మీరు కూడా గుమ్మడికాయ తినడం ఇష్టం లేకుంటే, మీరు దానిని మీ సౌందర్య చికిత్స లేదా చర్మ సంరక్షణ కోసం ఉపయోగించవచ్చు. గుమ్మడి కూర తింటే బోరింగ్ గా అనిపిస్తుందా? అయితే ఈ విధంగా మీరు దీన్ని సౌందర్య చికిత్సలో ఉపయోగించవచ్చు. గూస్ బంప్స్: నిగనిగలాడుతున్న ఎర్రటి నాగుపామును చూసారా? వైరల్ అవుతున్న వీడియో..! గుమ్మడికాయతో చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోండి. గుమ్మడికాయ అందరికీ తెలిసిన కూరగాయ. అయితే, ఈ కూరగాయలను ఇష్టపడే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. గుమ్మడికాయ కూర చేసేటప్పుడు ప్రజలు తరచుగా దాని గింజలను పారేస్తారు, బహుశా గుమ్మడి గింజలు అనేక సౌందర్య ప్రయోజనాలను కలిగి ఉన్నాయని వారికి తెలియకపోవచ్చు. అవును, మీరు సరిగ్గా చదువుతున్నారు. బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో గుమ్మడి గింజలు ఎలా ప్రభావవంతంగా ఉంటాయో తెలుసుకుందాం. గుమ్మడికాయ ఫేస్ మాస్క్ మీరు గుమ్మడికాయ పురీకి కొన్ని చుక్కల తేనె మరియు పాలు జోడించడం ద్వారా ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు, ఇది చర్మాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. గుమ్మడికాయలో ఎంజైమ్‌లు మరియు ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్‌లు పుష్కలంగా ఉంటాయి, ఇవి చర్మాన్ని మెల్లగా ఎక్స్‌ఫోలియేట్ చేసి మెరుస్తూ ఉంటాయి. ఈ మాస్క్ వేసుకునే ముందు, ముఖాన్ని శుభ్రం చేసి 15–20 నిమిషాల పాటు అలాగే ఉంచి, తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. గుమ్మడికాయ బాడీ స్క్రబ్ గుమ్మడికాయను ఉపయోగించే మరొక మార్గం ఏమిటంటే, గుమ్మడికాయ పురీని బ్రౌన్ షుగర్ మరియు ఆలివ్ ఆయిల్‌తో కలిపి బాడీ స్క్రబ్‌గా ఉపయోగించడం. బ్రౌన్ షుగర్ మరియు గుమ్మడికాయ కలిసి వాటి సహజ ఎంజైమ్‌లతో చర్మాన్ని సున్నితంగా ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఆలివ్ ఆయిల్ చర్మాన్ని లోతుగా తేమ చేస్తుంది, మృదువుగా మరియు కాంతివంతంగా చేస్తుంది. గుమ్మడికాయ గుజ్జులో కొన్ని చుక్కల విచ్ హాజెల్ మరియు లావెండర్ ఎసెన్షియల్ ఆయిల్‌లను జోడించడం ద్వారా ప్రారంభించండి. గుమ్మడికాయలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి మరియు మంటను తగ్గించడంలో సహాయపడతాయి, అయితే మంత్రగత్తె హాజెల్ సహజ ఆస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది, రంధ్రాలను బిగించి, చర్మంలో నూనె ఉత్పత్తిని సమతుల్యం చేస్తుంది. క్రీమీ హెయిర్ ట్రీట్‌మెంట్ చేయడానికి, గుమ్మడికాయ పురీని పెరుగు మరియు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెతో కలిపి అప్లై చేయండి. గుమ్మడికాయలో విటమిన్ ఎ మరియు సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి మరియు జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తాయి. పెరుగు ప్రోటీన్ మరియు తేమను జోడిస్తుంది, అయితే కొబ్బరి నూనె దెబ్బతిన్న జుట్టును కండిషన్ మరియు రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. తడి జుట్టుకు మాస్క్‌ని అప్లై చేసి, 30 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై షాంపూ చేసి, మృదువుగా, మెరిసే జుట్టు కోసం మామూలుగా కండిషన్ చేయండి. గుమ్మడికాయ పెదవి స్క్రబ్ గుమ్మడికాయతో చేసిన లిప్ స్క్రబ్ సహాయంతో, పొడి మరియు పగిలిన పెదాలను వదిలించుకోవచ్చు. తీపి మరియు స్పైసి ఎక్స్‌ఫోలియేటింగ్ చికిత్స కోసం గుమ్మడికాయ పురీని గ్రాన్యులేటెడ్ చక్కెర మరియు కొద్దిగా దాల్చిన చెక్కతో కలపండి. స్క్రబ్‌ని మీ పెదవులపై వృత్తాకార కదలికలో నెమ్మదిగా మసాజ్ చేయండి, తద్వారా మృత చర్మ కణాలు తొలగిపోయి లోపల మృదువైన చర్మం కనిపిస్తుంది. గోరువెచ్చని నీటితో స్క్రబ్‌ను కడగాలి, ఆపై అదనపు తేమ మరియు రక్షణ కోసం లిప్ బామ్‌ను వర్తించండి.

# ఈ ఒక్క పండులో తిరుగులేనన్ని లాభాలు..

## పోషకాల పవర్‌హౌస్.. తింటే ఆ వ్యాధులన్నీ పరార్..



అవకాడో ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.. ఈ పండులో ఎన్నో ఔషధ గుణాలు, పోషకాలు దాగున్నాయి. అవకాడోలు సాధారణంగా సూపర్ మార్కెట్‌లలోనే ఎక్కువగా లభ్యమవుతాయి. అవకాడో తీపి, చేదు, వగరు రుచి కలిగి ఉంటుంది. దీనిని జ్యూస్‌లా చేసుకోని తాగడంతోపాటు.. కూరగాయలాగా వివిధ వంటకాల్లో ఉపయోగిస్తారు. ముఖ్యంగా సలాడ్‌లు,



శాండ్‌విచ్‌లు, టోస్ట్, స్మూతీస్, డిప్స్, డెజర్ట్‌లకు జోడిస్తారు. అంతేకాకుండా, అవకాడోలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. అందుకే వీటిని తినాలని వైద్య నిపుణులు చెబుతుంటారు. అవకాడో తినడం వల్ల కలిగే ఆరు ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకోండి.. అవకాడో ప్రయోజనాలు.. గుండెను ఆరోగ్యవంతంగా ఉంచుతుంది.. అవకాడోలు మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉన్నాయి. అదే రకమైన కొవ్వులు ఆలివ్ ఆయిల్‌లో ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులు, స్ట్రోక్, ఇతర దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్‌కు మంచి మూలం.. జీర్ణక్రియ ఆరోగ్యానికి ఫైబర్ చాలా అవసరం.. బరువు నిర్వహణకు తోడ్పడేలా ఎక్కువ కాలం నిండుగా అనుభూతి చెందడంలో మీకు సహాయపడుతుంది. అవోకాడోలు కరిగే, కరగని ఫైబర్ రెండింటికి అద్భుతమైన మూలం. ఇవి మీ జీర్ణవ్యవస్థను బాగా అమలు చేయడానికి కలిసి పని చేస్తాయి. విటమిన్లు-ఖనిజాలు అవోకాడోలు విటమిన్ సి, ఇ, కె, బి6, పొటాషియం, మెగ్నీషియం, ఫోలేట్‌తో సహా ముఖ్యమైన విటమిన్లు, ఖనిజాల పవర్‌హౌస్. ఈ పోషకాలు గాయాలు నయం చేయడంలో, రోగనిరోధక వ్యవస్థ పనితీరు, ఎముకల ఆరోగ్యం వంటి విభిన్న శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అవకాడోలు లుటిన్, జియాక్సంతిన్‌లను కలిగి ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైన రెండు కెరోటినాయిడ్లు. ఈ పోషకాలు వయస్సు-సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పేగు ఆరోగ్యానికి తోడ్పడుతుంది.. అవకాడోస్‌లోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు మొత్తం ఆరోగ్యానికి ముఖ్యమైన మంచి గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఒక ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోమ్ ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బులు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి పనిచేస్తుంది.. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అవకాడోలు అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మెదడు ఆరోగ్యానికి కీలకమైన ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం దీనికి కారణం కావచ్చు..

# మానవాళిపై పగబట్టిన వైరస్‌లు ..

## కరోనా కంటే వేగంగా విస్తరిస్తోన్న బర్డ్ ఫ్లూ.. ప్రమాదకరం అంటూ ఆందోళన



ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా బర్డ్ ఫ్లూపై కూడా ఓ పరిశోధన జరిగింది. పిట్స్‌బర్గ్‌లో బర్డ్ ఫ్లూపై పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు ఈ వ్యాధిని పెద్ద ముప్పుగా అభివర్ణించారు. రాబోయే కాలంలో ఈ వ్యాధి భారీ సంఖ్యలో ప్రజలకు సోకే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బర్డ్ ఫ్లూ వైరస్ హెచ్5ఎన్1 చాలా వేగంగా విస్తరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఇప్పుడు పక్షులు, జంతువులకు కూడా వ్యాధి సోకుతోంది. ఈ వైరస్ ఇలాగే పెరుగుతూ ఉంటే రాబోయే కాలంలో కరోనా కంటే ప్రమాదకరమైన మహమ్మారి రూపం దాల్చవచ్చు. కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ 100 రెట్లు ఎక్కువ ప్రమాదకరం అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ గతంలో కంటే ఇప్పుడు చాలా వేగంగా విస్తరిస్తున్నందున శాస్త్రవేత్తలు ఈ భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో కోళ్లలో మాత్రమే ఈ వ్యాధి ఎక్కువగా ఉండేది. అయితే ఇప్పుడు ఆవులు, పిల్లులు, మనుషులు కూడా దీని బారిన పడుతున్నారు. బర్డ్ ఫ్లూ ఇన్ఫెక్షన్ అమెరికాలో కోళ్లు, 337,000 కోడిపిల్లల్లో ఉన్నట్లు కనుగొన్నారు. దీంతో భారీ సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. తాజాగా అమెరికాలోని టెక్సాస్‌లోని ఓ డెయిరీ ఫామ్‌లో పనిచేస్తున్న వ్యక్తికి హెచ్5ఎన్1 వైరస్ సోకినట్లు తేలింది. ఈ కారణంగానే శాస్త్రవేత్తలు దీనిపై పరిశోధనలు చేయగా.. బర్డ్ ఫ్లూ వైరస్ లో అనేక రకాల మ్యుటేషన్లు జరుగుతున్నట్లు గుర్తించారు. ఇంతలో బర్డ్ ఫ్లూ కోవిడ్ కంటే పెను ముప్పుగా మారుతుందా.. భారతదేశంలో కొత్త అంటువ్యాధి రూపాన్ని తీసుకుంటుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. బర్డ్ ఫ్లూ అంటే ఏమిటి? రాజస్థాన్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ ఎన్ఆర్ రావత్ హెచ్5ఎన్1 ఇన్ఫ్లుఎంజా వైరస్ వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందని వివరించారు. ఈ వైరస్ పక్షుల మధ్య వ్యాపిస్తుంది. వాటి శ్వాసనాళాలపై దాడి చేస్తుంది. ఈ కారణంగా పక్షులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతాయి. సరైన సమయంలో చికిత్సను అందించకపోతే అవి చనిపోతాయి. ఈ వైరస్ పక్షుల మలం, లాలాజలం ద్వారా ఒకదానికొకటి వ్యాపిస్తుంది. దీని ఇన్ఫెక్షన్ రేటు చాలా ఎక్కువగా ఉంది. కొద్ది రోజుల్లోనే ఈ వైరస్ లక్షలాది పక్షులకు సోకుతుంది. వాటి మరణానికి కారణమవుతుంది. బర్డ్ ఫ్లూ మనుషులకు ఎలా వ్యాపిస్తుంది? బర్డ్ ఫ్లూ సోకిన పక్షుల నుంచి మనుషులకు వ్యాపిస్తుందని డాక్టర్ రావత్ వివరించారు. పక్షుల చుట్టూ నివసించే, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసే వ్యక్తులు ఈ వ్యాధి బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. బర్డ్ ఫ్లూ పక్షి మలం పడిన ప్రాంతాల్లో తిరిగే మానవులకు వ్యాపిస్తుంది. దీని వల్ల దగ్గు, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. కొన్ని సందర్భాల్లో ఇది న్యుమోనియాకు కూడా కారణం అవుతుంది. సకాలంలో చికిత్స చేయకపోతే, మరణం సంభవించవచ్చు. ఇది కోవిడ్ కంటే ప్రమాదకరమా? కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ చాలా ప్రమాదకరమని ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్ హెచ్ఓడి డాక్టర్ జుగల్ కిషోర్ చెప్పారు. దీని కారణంగా మరణాల రేటు కోవిడ్ కంటే చాలా రెట్లు ఎక్కువ. అయితే బర్డ్ ఫ్లూ మానవ సంక్రమణ తక్కువగా ఉంటుంది. అంటే ఈ వైరస్ పక్షి నుంచి మనిషికి వ్యాపించినప్పటికీ.. ఇది ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించదు. అయితే కోవిడ్ చాలా త్వరగా సోకుతుంది. ఒక వ్యక్తికి బర్డ్ ఫ్లూ సోకినా అది మరొకరికి వ్యాపించే అవకాశాలు తక్కువ. అటువంటి పరిస్థితిలో, కోవిడ్ కంటే బర్డ్ ఫ్లూ పెద్ద అంటువ్యాధిగా మారే ప్రమాదం తక్కువ. డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ భారతదేశంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ప్రతిసారీ ఈ వ్యాధి అదుపులోకి వస్తుంది. అటువంటి పరిస్థితిలో భయపడాల్సిన అవసరం లేదు. బర్డ్ ఫ్లూ చరిత్రలో మానవులలో దాని సంక్రమణ కేసులు చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ ప్రజలు ఈ వ్యాధి లక్షణాల గురించి తెలుసుకోవడం, దానిని నివారించడం చాలా ముఖ్యం. మానవుల్లో కనిపించే లక్షణాలు తలనొప్పిజి రివర్స్ కండరాల నొప్పి జ్వరం శ్వాసకోస ఇబ్బంది. బర్డ్ ఫ్లూకి ఏదైనా నివారణ ఉందా? బర్డ్ ఫ్లూకు తగిన మందు లేదని, కేవలం లక్షణాల ఆధారంగానే రోగికి చికిత్స అందిస్తున్నామని డాక్టర్ కిషోర్ చెప్పారు. అయితే బర్డ్ ఫ్లూ నివారణ సులభంగా చేయవచ్చు. దీని కోసం బర్డ్ ఫ్లూ సోకిన పక్షితో సంబంధం లేకుండా ఉండటం ముఖ్యం. పక్షి దగ్గరికి వెళ్లినా అతను కిట్ ధరించాలి. చికెన్ తింటుంటే బాగా ఉడికించాలి. క్రమం తప్పకుండా చేతులు కడుక్కోండి. ఫ్లూ లక్షణాలు కనిపిస్తే చికిత్స పొందండి.

# వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెస్ట్ డ్రిక్స్ ఇవే..

## ఆరోగ్యంతోపాటు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయ్



ఏప్రిల్ నెల ప్రారంభం నుంచే ఎండ వేడిమి ప్రారంభమైంది. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడానికి వేసవిలో చల్లని పానియాల వైపు అందరూ మొగ్గు చూపుతారు. అందుకే శీతల పానీయాలు, పండ్ల రసాలను దుకాణాల్లో కొని తాగుతుంటారు. అయితే మధుమేహం వ్యాధిగ్రస్తులు మాత్రం వీటి విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ద్రవపదార్థాలు ఎంత ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అంత మంచిది. కానీ మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్ని రకాల పానీయాలు తీసుకోలేరు. ప్యాక్ చేసిన పండ్ల రసాలు, శీతల పానీయాలలో కృత్రిమ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది చాలా హానికరం. మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచని పానీయాలు తీసుకోవాలి. వేడి రోజులలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచేందుకు మధుమేహ వ్యాధిగ్రస్తులు చక్కెర రహిత పానీయాలు తీసుకోవాలి. వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడానికి తగినంత నీరు తాగాలి. మధుమేహ వ్యాధిగ్రస్తులు నిమ్మరసం తాగవచ్చు. నిమ్మరసంలో విటమిన్ సి ఉంటుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులలో ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అయితే నిమ్మరసం మర్చిపోయి కూడా పంచదార కలపకూడదు. వేసవిలో క్యాన్ వాటర్ తాగాలి. డబ్ వాటర్‌లో ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలో మినరల్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. బాటిల్ వాటర్ తాగడం వల్ల షుగర్ పెరిగే అవకాశం తక్కువ. మధుమేహ వ్యాధిగ్రస్తులు పుల్లని పెరుగు తినవచ్చు. ప్రోబయోటిక్స్‌తో లోడ్ చేయబడిన ఈ పానీయం ప్రేగుల సంరక్షణను ఉపయోగపడుతుంది. అలాగే షుగర్, ప్రెజర్, కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఉదయాన్నే కాకరకాయ రసాన్ని తాగాలి. ఈ కూరగాయల రసాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, బరువు తగ్గడానికి సహాయపడతాయి. అంతేకాకుండా ఈ డ్రింక్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది.

# వెల్లుల్లి తింటే మగవారికి సూపర్ బెనిఫిట్స్

వెల్లుల్లి అందరి వంటిళ్లలో ఎప్పుడూ కనిపించేదే. అది లేకుండా ఏ కర్రీ చేయరు. వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని మనం తరచుగా వింటూ ఉంటాం. శరీరంలో కొలెస్ట్రాల్ క్లియర్ చేయడంలో వెల్లుల్లి బెస్ట్ అని చెబుతుంటారు. పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ మన బాడీకి చాలా మేలు చేస్తుంది. మన పేగులో ఉండే మంచి బ్యాక్టీరియా పోషణకు ఇది చాలా అవసరమైనది. ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, సల్ఫర్ కూడా వెల్లుల్లిలో లభిస్తాయి. అలానే వెల్లుల్లిలో యాంటీమైక్రోబయల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ లక్షణాలు ఉంటాయి. పురీషనాళం, రొమ్ము, పెద్దపేగు, ప్రొస్టేట్ వంటి క్యాన్సర్లకు చెక్ పెట్టడంతో ఇది సాయపడుతుంది. అందుకే మీ ఆహారంలో వెల్లుల్లి ఉండేలా చూసుకోవడం కీలకం. వెల్లుల్లి జలుబుని నివారిస్తుందని చాలా అధ్యయనాల్లో స్పష్టమైంది. ఇన్ఫెక్షన్ల నివారణకు వెల్లుల్లి ఉపయోగపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళుతాగితే హైబీపీ లక్షణాలు తగ్గుతాయట వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని చెడు పదార్థాలను బయటకు పంపుతాయి. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో వెల్లుల్లి సాయపడుతుంది. ఇమ్యూనిటీ పెరగడాలంటే ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని నమలడం మంచిది వెల్లుల్లి పురుషులలో శక్తిని పెంచుతుంది. వీర్యంలోని నాణ్యతను కూడా రక్షిస్తుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ లైంగిక అవయవాలకు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో ఉపకరిస్తుంది.

# సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఎంట్రీలో తప్పులు దొర్ల వద్దు

## - మంథని డీఎల్పీఓ సతీష్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ లో తప్పులు దొర్ల వద్దని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి (డీ.ఎల్.పీ.ఓ) కొమ్మెర సతీష్ కోరారు. ఈ మేరకు రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న డేటా ఎంట్రీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. రామగిరి మండలంలో ప్రభుత్వము సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంశాలపై సర్వే నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలో 17 గ్రామాలలో సర్వేను 102 మంది ఏనుమ్యూరేటర్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ బద్రి శైలాజ రాణి, ఎంపీఓ దేవరకొండ ఉమేష్,ఐసీడీఎస్ సూపర వైజర్ లు పల్లె అనిత, పర్కల.శారదా, డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఆర్.ఐ లు కే. మహేష్,రెవెల్లి నిహారిక, ఐకేపీ ఏపీఎం గొట్టే స్వరూప రాణి, గ్రిడ్ ఏ.ఈ వాసవి, ఉపాధి ఈ.సీ రాసపల్లి లక్ష్మన్ లు ఆయా గ్రామాలలో సర్వే పనులను పరిశీలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ క్రమంలో రామగిరి మండలంలోని పూర్తి అయిన సర్వే ఫారంలను కంప్యూటర్ లో భద్రపరుస్తున్నారు. ఈ మేరకు గత మూడు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. మండలంలో సర్వే దాదాపుగా పూర్తికా వచ్చింది. డోర్ లాక్ ఇల్లు మినహా అన్ని గృహంల సర్వే పూర్తి అయిందని తెలిపారు.

# రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

## - బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25:-** మంథని వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ను సందర్శించి రైతులు హమాలీ కార్మికులు కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా లిబూడిద గణేష్‌లి మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో కాంటాల సంఖ్యను పెంచి కొనుగోళ్ల వే గమ్ పెంచాలని డిమాండ్ చేశారు రైతులు నెలల తరబడి కాంటాల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని అకాల వర్షాలు వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. మార్కెట్లో సరిపడ జల్లడ మిషన్లు అందుబాటులో ఉంచాలని గనసంచుల కొరత లేకుండా చూడాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ డబ్బులను సక్రమంగా రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు రైతులకు 2o5 ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలని రైతు కార్మిక వ్యవసాయ కూలీల న్యాయమైన డిమాండ్లను సాధన కోసం రేపు అనగా నవంబర్ 26న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావు రవి, రైతు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

# శివాలయంలో ఉసిరి భోజనాలు



**జమ్మికుంట నవంబర్ 25 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట పట్టణంలోనీ శివాలయంలో సోమవారం కార్తీక ఉసిరి భోజనాలు శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ఫస్ట్ అడిషనల్ మెజిస్ట్రేట్ హుజరాబాద్ పద్మ సాయి శ్రీ కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శివాలయంలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేణుగోపాల శర్మ తీర్థప్రసాదాలు అందించారు జమ్మికుంట పట్టణానికి చెందిన అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉసిరి భోజనాలను ఘనంగా నిర్వహించారు అయితు కళావతి శివ ప్రకాష్ ఉషశ్రీ సంతోష్ శ్వేతా హరిశంకర్ కొమురవెల్లి అరుణ జ్యోతి సాయిరాం దంపతులు అన్నప్రసాద వితరణ దాతలుగా పాల్గొన్నారు.

# సెపక్ తక్రా ఉపాధ్యక్షునికి సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 25 :** సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికైన పూదరి సత్యనారాయణ గౌడ్ ను సోమవారం బీఆరెస్ మండల నాయకులు శాలువా పూలమాలతో సత్కరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్బంగా వారు ఆకాంక్షించారు. మండల బీఆరెస్ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర బీఆరెస్ యువజన నాయకుడు జక్కు రాకేష్, బీఆరెస్ పట్టణ అధ్యక్షుడు కాపురవేన భాస్కర్, నాయకులు బుర్ర శంకర్ గౌడ్, రొద్ద శ్రీనివాస్, ఎండీ. ఇబ్రహీం, మట్ట రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియా విమర్శలు...

## పట్టించుకోవాల్సిన పనిలేదన్న జాన్వీ

ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరిన జాన్వీకపూర్ కోలుకుని ఇంటికి చేరుకుని.. రెండ్రోజుల్లోనే మళ్లీ యాక్టివ్ అయ్యాక వరుస ప్రమోషన్లో పాల్గొంటున్నారు. తన తదుపరి చిత్రం 'ఉలర్ఘ్' చిత్రం విడుదల నేపథ్యంలో ఆమె వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో సోషల్‌మీడియా ట్రోల్స్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆన్‌లైన్ వేదికగా స్టార్‌కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. అసలు వాటిని పట్టించుకోవడం కూడా వృథా. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడినవాళ్లే అదే విషయంపై రేపు తిడతారు. ముక్కూ, మొఖం తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం దేనికి?. మనకు మనమే ప్రాధాన్యం ఇచ్చుకోవాలి' అని అన్నారు. అనంతరం అనంత్ అంబానీ సతీమణి రాధిక మర్చంట్ కోసం పార్టీ ఇవ్వడంపైజాన్వీ మాట్లాడారు. 'రాధిక నాకు మంచి ఫ్రెండ్. తను మాతో చాలా సరదాగా ఉంటుంది. మమ్మల్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. అందుకే, వివాహానికి ముందు ఆమె కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ ఏర్పాటుచేయాలని ఫ్రెండ్స్ అందరం అనుకున్నాం. అందులో భాగంగా గ్రాండ్ పార్టీ ఇచ్చాం. తను చాలా సంతోషించింది' అని చెప్పారు. 'ఉలర్ఘ్' విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జంగ్లీ పిక్చర్స్ సంస్థ నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ తైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.



# నేనంటే తనకు అస్సలు పడదు

## అషికా రంగనాథ్

అందం, అభినయ సామర్థ్యం రెండూ దండిగా ఉన్న కథానాయిక అషికా రంగనాథ్. కలిసొచ్చే అదృష్టం కోసం కళ్లలో దీపాలు పెట్టుకొని మరీ ఎదురు చూస్తున్నది ఈ కన్నడ కస్తూరి. సిద్ధార్థ్‌కి జోడీగా ఈ అందాలభామ నటించిన 'మిస్ యు' సినిమా ఈ నెల 29న విడుదల కానుంది. ఎన్.రాజశేఖర్ దర్శకత్వంలో సామ్యూల్ నిర్మించిన ఈ చిత్రంపై అషికా ఎంతో ఆశ పెట్టుకున్నది. ఇటీవల ఈ సినిమా గురించి తను మాట్లాడుతూ 'ఇందులో నా పేరు సుబ్బులక్ష్మి. సిద్ధార్థ్ పేరు వాసుదేవ్. నేనంటే తనకు అస్సలు పడదు. కానీ.. అనుకోకుండా నా ప్రేమలో పడిపోతాడు. కారణం ఏంటో తెరపైనే చూడాలి.' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్. ఇంకా మాట్లాడుతూ 'నేను ఎలాంటి పాత్రలనైతే ఇష్టపడతానో.. అలాంటి పాత్ర సుబ్బులక్ష్మి. తను ఇన్నోసెంట్. పక్కా ట్రెడిషనల్. ఓ విధంగా ఇది సుబ్బులక్ష్మి కథే. ఇంతటి మంచి పాత్ర ఇచ్చిన దర్శకుడు రాజశేఖర్‌కీ, హీరో సిద్ధార్థ్‌కీ థ్యాంక్స్ చెప్పుకుంటున్నా' అని తెలిపింది అషికా.

# తననెవరో అందరికీ తెలుసు..

## రిలేషన్‌షిప్‌పై రష్మిక మందన్న

టాలీవుడ్‌లో మోస్ట్ క్రేజీయెస్ట్ కాంబోలో టాప్‌లో ఉంటుంది విజయ్ దేవరకొండ –రష్మిక మందన్నా. గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ఈ ఇద్దరు ఆఫ్ స్క్రీన్‌లో కూడా సూపర్ బాండింగ్ మెయింటైన్ చేస్తుంటారని తెలిసిందే. ఎప్పటికప్పుడు కలిసి కనిపిస్తూ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తుంటారు. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్‌లో ఉన్నారని చాలా కాలంగా నెట్టింట చర్చ నడుస్తుంది. అయితే దీనిపై మాత్రం అటు రష్మికకానీ, ఇటు విజయ్ దేవరకొండ కానీ సస్పెన్స్ మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. అభిమానుల్లో నెలకొన్న డైలామాకు రష్మిక మందన్నా చెక్ పెట్టేసింది. చెన్నైలో జరిగిన పుష్ప 2 వేడుకలో తన రిలేషన్ షిప్ స్టేటస్‌పై ఓపెన్ అయిపోయింది కన్నడ సోయగం. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? అతడు ఇండస్ట్రీ చెందిన వాడేనా..? అని యాంకర్ అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అతడెవరో అందరికీ తెలుసునని చెప్పింది. రష్మిక సమాధానంతో ఆడిటోరియం అంతా అరుపులు,కేకలతో దద్దరిల్లిపోయింది. విజయ్ దేవరకొండతో ఉన్న రిలేషన్‌షిప్‌పై చాలా కాలంగా నెలకొన్న సస్పెన్స్‌కు తాజా కామెంట్స్‌తో ఫుల్ స్టాప్ పెట్టేసింది రష్మికమందన్నా. మరోవైపు ఇటీవలే తాను డేటింగ్‌లో ఉన్నానని, ఇప్పుడు తన వయస్సు 35 ఏండ్లు. ఇంకా సింగిల్‌గా ఉండమంటారా..? అందరం ఏదో ఒకటైంలో పెళ్లి చేసుకోవాల్సిందే..అంటూ రిలేషన్‌షిప్ గురించి హింట్ ఇచ్చేశాడు విజయ్ దేవరకొండ. ఈ లెక్కన త్వరలోనే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా పెండ్లిపై క్లారిటీ వచ్చే అవకాశాలు లేకపోలేదంటున్నారు సినీ జనాలు.



# వర్మ ఫోన్ స్విచ్ఛాఫ్

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించిన మేరకు నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు వర్మ. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు.



# భక్తకన్నప్ప రిలీజ్ అప్పుడే...?

టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, గ్లోబల్ స్టార్ ప్రభాస్, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్, ఐశ్వర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాత్రలకు సంబంధించిన లుక్స్ విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. లార్డ్ శివ అపర భక్తుడు కన్నప్ప చిత్రాన్ని 2025 ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రభాస్–మారుతి కాంబినేషన్‌లో వస్తోన్న రాజాసాబ్ ఏప్రిల్ 10న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ లెక్కన ఏప్రిల్‌లో రెండు సినిమాల మధ్య పోరు ఎలా ఉంటుందనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే కన్నప్ప నుంచి లాంచ్ చేసిన టీజర్, పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. కన్నప్ప నుంచి షేర్ చేసిన తిన్నడు, ముండడు, చండుడు, మారెమ్మ, పిలక–గిలక పాత్ర సోషల్ మీడియాలో రౌండప్ చేస్తున్నాయి. కన్నప్పలో బాలీవుడ్ యాక్టర్ అక్షయ్‌కుమార్ శివుడిగా నటిస్తున్నాడు. ఈ చిత్రానికి మెలోడీ బ్రహ్మ మణిశర్మ, స్టీఫెన్ దేవసి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీని 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, బ్యానర్లపై సంయుక్తంగా తెరకెక్కిస్తుండగా.. పరుచూరి గోపాలకృష్ణ, బుర్రా సాయిమాధవ్, తోట ప్రసాద్ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. మంచు విష్ణు తొలి పాన్ ఇండియా సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.





# అమిర్‌తో విడిపోయాకా బాగానే ఉన్నా

## దర్శకురాలు కిరణ్ రావు వెల్లడి

ఆమిర్‌ఖాన్‌తో వైవాహిక జీవితానికి స్వస్తి పలకడంపై ఆయన మాజీ సతీమణి, దర్శకురాలు కిరణ్‌రావు స్పందించారు. విడాకుల తర్వాత తాను కుంగిపోలేదని, సంతోషంగా ఉన్నానని చెప్పారు. ఇరు కుటుంబాలు తనకు అండగా ఉన్నాయని చెప్పారు. సంబంధాలు ఎప్పటికప్పుడు పునర్నిర్వచించబడాలని నేను భావిస్తున్నా. ఎందుకంటే, మనం పెరిగేకొద్దీ మనుషులుగా మారతాం. సుమారు 16 ఏళ్ల వైవాహిక బంధానికి స్వస్తి పలకాలని నిర్ణయించుకున్నప్పుడు ఎమోషనల్, మానసికంగా దానిని తట్టుకోవడానికి కాస్త సమయం పట్టింది. విడాకుల తర్వాత సంతోషంగా ఉంటాననుకున్నా. అదే జరిగింది. ఆమిర్ నా జీవితంలోకి రావడానికి ముందు చాలా ఏళ్లు సింగిల్‌గానే ఉన్నా. నా స్వతంత్రతను ఎంజాయ్ చేశా. కాకపోతే అప్పట్లో కొన్నిసార్లు ఒంటరిగా ఫీలయ్యా. కానీ, ఇప్పుడు అలా కాదు. నా కొడుకు ఆజాద్ ఉండటంతో ఒంటరితనం నా దరి చేరదు. ఇరు కుటుంబాల నుంచి నాకు సపోర్ట్ ఉంది. ఆమిర్‌తో ఇప్పటికీ నాకు మంచి అనుబంధం ఉంది' అని చెప్పారు.ఆమిర్‌ఖాన్ నటించిన 'లగాన్'కు కిరణ్‌రావు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు. 2005లో ఆమిర్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు ఉన్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com